VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H 203

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు: ఆదివారం నుంచి 15 పైసలు

	ఏజంటు ద్వారా		బోనుద్వారా
సంవత్సరానికి	రు 44 00	....	రు 58 00
6 నెలలకు	రు. 22 00	....	రు. 29 00
3 నెలలకు	రు 11-25	....	రు 14-50
నెలకు	రు 3-75	....	రు 5-00

విశాలాంధ్ర

టెలిఫోన్ 702783

సంపుటి 18. సంచిక 120] విజయవాడ 28—7—1968 ఆదివారం [8 పేజీలు 15 పై.

అఖిల నాగా సమావేశానికి రహస్య నాగా ప్రతినిధులు

కొహిమా, జూలై 27

వచ్చేమాసంలో జరుగనున్న అఖిల నాగా మహాసభలో పాల్గొనేందుకు తమ ప్రతినిధులుగా 9 మంది సభ్యులతోకూడిన ప్రతినిధివర్గాన్ని పంపాలని రహస్య నాగాలు నిశ్చయించారు.

గత బుధవారం ఒక బహిరంగసభలో ఈ బృందాన్ని ఎన్నుకున్నారు. వారిలో నాగా జాతీయ మండలి ఉపాధ్యక్షుడు. మాజీ ముఖ్యమంత్రి. మరో మంత్రి కూడా వున్నారు.

ప్రభుత్వానికి సరకుల సప్లైలో వ్యాపారవర్గాలమోసం

అసలు వస్తువులు పంపకుండానే డబ్బుకాజేస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడి

అడ్వాన్స్ లిచ్చే విషయాన్ని ప్రభుత్వం పునరాలోచిస్తుందని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 27

కేంద్ర ప్రభుత్వానికి సప్లయిచేసే వస్తువుల విషయంలో గల "అడ్వాన్స్ చెల్లింపు" సౌకర్యాలను కొన్ని ప్రయివేటు వాణిజ్య సంస్థలు దుర్వినియోగం చేస్తున్నాయని, అసలు వస్తువులు యివ్వకుండా అడ్వాన్స్ తీసుకొని ఎగవేయటం, ఒక్కోసారి కొన్ని వస్తువులు పంపి మిగతావి పంపకపోవటం జరుగుతున్నదని, కేంద్ర గృహ నిర్మాణ, సప్లయిల శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు నేడిక్కడ అన్నారు.

కేంద్ర ప్రభుత్వ కొనుగోలు వ్యవహారాల సలహా మండలిలో ఆయన ప్రసంగిస్తూ కొన్ని వస్తువులను రైల్వేలకు ఎత్తకుండానే, ఎత్తినట్లు దొంగసీసీదులు చూపించి ప్రభుత్వం వద్ద డబ్బు గుంజిన ఉదాహరణలు వున్నాయని అన్నారు.

ఇంజనీరింగ్ సంస్థలు, వాణిజ్యసంస్థలూ తమ విషయంలో జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరించారు.

ఇచ్చిన సౌకర్యాలను వ్యాపార వర్గాలు కేంద్ర ప్రభుత్వానికి చేసే సప్లయిల విషయంలో దుర్వినియోగపరుస్తున్న దృష్ట్యా, ఈ సౌకర్యాలను సవరించే విషయం కూడా ఆలోచించవలసివస్తున్నదని అన్నారు.

కొన్ని వ్యాపార సంస్థలు మూడేసార్లు బిల్లులు పంపి 50 శాతం డబ్బు తగ్గించాలని అన్నారు. 1967-68 లో ఎక్కువ దిగుమతి మూలధనం అధికంగా వుందని తెలిపారు.

ఫారిన్ ఎక్స్ఛేంజ్ పరిస్థితి, బాయిల్డ్లువంటి వాటిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడానికి అనుమతిలేకపోవటం లేదని, వీటిని దేశంలోనే తయారు చేసుకోవచ్చునని అన్నారు.

రక్షణ శాఖకు కావలసినసరుకుల సప్లయి విషయంకూడా వాణిజ్య వర్గాలు అధిక ధరలు వేసుకొని ఎక్కువ లాభాలకు సప్లయి చేస్తున్నారని చెప్పారు.

దెశంలోవున్న ఇంజనీరింగ్ పరిశ్రమలకు సరిపడ ఎన్ని చూసినప్పటికీ కేంద్రప్రభుత్వం తీసికున్న చర్యలను గురించి మంత్రి వివరించారు. ఈ చర్యల వల్ల వివిధ పరిశ్రమల సంస్థలనుంచి ప్రభుత్వం కొనుగోలుచేసే సరకులు అధికం అయినాయని అన్నారు.

సరకులకొనుగోలు విషయంలో ప్రభుత్వం అవలంబించుచున్న విధానాలను ఆయన వివరించారు.

విదేశీ ద్రవ్యమూలధనం అదా స్వదేశీ పరిశ్రమలకు హెచ్చు పనిని కల్పించేదిగాను ప్రభుత్వ విధానం వుంటున్నదని అన్నారు. దీనివల్ల విదేశాలనుంచి ఆహార్యాలు మిగతా వస్తువులు కొనుగోలు 29 శాతం 1967-68 లో ఎక్కువ దిగుమతి మూలధనం అధికంగా వుందని తెలిపారు.

ఫారిన్ ఎక్స్ఛేంజ్ పరిస్థితి, విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడానికి అనుమతిలేకపోవటం లేదని, వీటిని దేశంలోనే తయారు చేసుకోవచ్చునని అన్నారు.

రక్షణ శాఖకు కావలసినసరుకుల సప్లయి విషయంకూడా వాణిజ్య వర్గాలు అధిక ధరలు వేసుకొని ఎక్కువ లాభాలకు సప్లయి చేస్తున్నారని చెప్పారు.

దెశంలోవున్న ఇంజనీరింగ్ పరిశ్రమలకు సరిపడ ఎన్ని చూసినప్పటికీ కేంద్రప్రభుత్వం తీసికున్న చర్యలను గురించి మంత్రి వివరించారు. ఈ చర్యల వల్ల వివిధ పరిశ్రమల సంస్థలనుంచి ప్రభుత్వం కొనుగోలుచేసే సరకులు అధికం అయినాయని అన్నారు.

సరకులకొనుగోలు విషయంలో ప్రభుత్వం అవలంబించుచున్న విధానాలను ఆయన వివరించారు.

విదేశీ ద్రవ్యమూలధనం అదా స్వదేశీ పరిశ్రమలకు హెచ్చు పనిని కల్పించేదిగాను ప్రభుత్వ విధానం వుంటున్నదని అన్నారు. దీనివల్ల విదేశాలనుంచి ఆహార్యాలు మిగతా వస్తువులు కొనుగోలు 29 శాతం మిగతా వస్తువులు కొనుగోలు 29 శాతం పెరిగినదని అన్నారు.

1967-68 లో ఎక్కువ దిగుమతి మూలధనం అధికంగా వుందని తెలిపారు.

ఫారిన్ ఎక్స్ఛేంజ్ పరిస్థితి, బాయిల్డ్లువంటి వాటిని

విశాలాంధ్ర

1968, జూలై 28 ఆదివారం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

రైల్వే, తంతి - తపాలా, రక్షణ పారిశ్రామిక, తదితర కేంద్ర ప్రభుత్వశాఖలలో వున్న 20 లక్షల మంది ఉద్యోగులు సెప్టెంబరు 19 వ తేదీ దేశవ్యాపిత నిరసన సమ్మెకు నిర్ణయించారు.

జీవితావసరాలకు అనుగుణమైన కనీస వేతన నిర్ణయం, కరువు భత్యాన్ని మూలవేతనంతో కలపటం-ఈ రెండూ కేంద్ర ఉద్యోగుల ప్రధాన కోర్కెలు. ఈ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించినా సరే-లేదా మధ్యవర్తి తీర్పుకు నివేదించినా సరేనని అడుగుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఈ కోర్కెలను తిరస్కరిస్తోంది. కరువు భత్యం, కనీస వేతన సమస్యల విషయంలో అభిప్రాయ భేదాలున్నాయనీ, ఆ సమస్యలను మధ్యవర్తి పరిష్కారానికి పంపటానికి సంప్రదింపుల యంత్రాంగం నిబంధనల దృష్ట్యా ఆ పరిధిలోకి రావనీ హోంమంత్రి చావన్ వాదన.

1960 లో అయిదు రోజులపాటు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె నోటీసులోని కోర్కెలలో ఒకటి నిర్బంధ మధ్యవర్తిత్వ పరిష్కారానికి అవకాశం కలిగించే యంత్రాంగాన్ని యేర్పరచటం. అప్పటినుండి ఈ సమస్యను దాటవేస్తూ 1966 నాటికి ఉమ్మడి సంప్రదింపుల యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది.

సంప్రదింపులద్వారా పరిష్కారానికేగాక - వేతనం, కరువు భత్యం. మొదలైన సమస్యల్లో అపరిష్కృతంగా వున్నవాటిని యూనియన్లుగాని, ప్రభుత్వంగాని కోరితే మధ్యవర్తి పరిష్కారానికి పంపాలని గూడా ఆ నిబంధనల్లో వుంది.

ఆనాడు తాను అంగీకరించిన ఈ సూత్రానికి విన్నంగా ప్రవర్తిస్తూన్న ప్రభుత్వ చర్య గర్హనీయం.

ఈ విషయం అలావుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలు ఈనాడు కొత్తవేమీగాదు.

రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో - దాదాపు పన్నెండేళ్ళకు పైబడి-15 వ త్రైపాక్షిక సమావేశం ఒక నిర్ణయం చేసింది. జీవితావసరాలకు అనుగుణమైన కనీస వేతన సూత్రాన్ని ఆమోదించింది. తామంగీకరించిన ఈ సూత్రాన్ని ప్రభుత్వం అమలు జరుపక నిరాకరించటంకంటే మోసం మరొకటుండదు.

ఉరకలూ పరుగులూ తీస్తాయనుకున్న ప్రణాళికలు ఆశించిన ఫలితాలు సాధించలేదనీ, ఈ పరిస్థితుల్లో ఈ కోర్కెలు అంగీకరించగల ఆర్థిక స్తోమతులేదనీ ప్రభుత్వవాదన తే వారి అసమర్థతను వారు అంగీకరించిన వారవుతారు. 1960 లో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జరిగితేనేగాని దేశంలో పెరుగుతున్న జాతీయ సంపద ఎవరి అనుభవంలోకి పోతున్నదనే విషయం పైన్దల ఆలోచనకు రాలేదు. కమిటీలను నియమించారు. నివేదికలుగూడా వచ్చాయి. కొద్దిమంది కుబేరులు కోట్లకు పడగలెత్తారనీ, కోట్లమంది సామాన్యులు కడుపు మాడి దస్తున్నారనీ వెల్లడయింది.

దీనికంతటికీ బాధ్యత వహించవలసిన ప్రభుత్వం - తన అసమర్థతకూ, అవినీతికీ, అక్రమాలకూ సంజాయిషీ చెప్పుకోవలసిన ప్రభుత్వం - ఈ నాడు సమ్మె న్యాయసమ్మతం గాదని శ్రీరంగనీతులు చెబుతోంది.

1957 లో ధరలను బట్టి కనీసవేతనం రు. 125/- వుండాలని అంచనా వేశారు. ఈ నాటి ధరవరలకు సరిమాస్తే రు. 260/- వుండాలి కాని ఈ నాడు అమల్లోవున్న కనీసవేతనం- కరువు భత్యంతో సహా - రు. 130/-

నడుములు నాయగటి బరువు మోయుచు ఉద్యోగులూ-రాజలాంఛనాలతో పూలపల్లకీం మీద ఇరవయ్యేళ్ళు ఊరేగించి ఇంకాఇరవయ్యేళ్ళు ఊరేగిస్తానని రాజులకూ, మహారాజులకూ.

సంస్థానాధిపతులకు లాలిపులూ - ప్రభుత్వోద్యోగులకు బెదిరింపులూ. తినితిరిగే వారికి రాజలాంఛనాలూ - బరువు మోసేవారికి ఆదిరింపులూ ?

సమ్మె న్యాయసమ్మతంకాదనే మంత్రివర్యులు తమనీతి, న్యాయం, ధర్మం ఏ పాటివో ఆలోచించారా ?

కరువుభత్యం పెరగటంవల్ల ధరలు పెరిగాయి గాబట్టి ధరలే అదుపులో పెడతామంటున్నారు పెద్దలు. విస్తా కుంభకోణాలను గురించి పార్లమెంటులో బయటపెట్టిన విచారించగలగుండెధైర్యంలేని ప్రభుత్వం ధరల పెరుగుదలకు బాధ్యులైనవట్టా వ్యాపారుల్ని అదుపులో పెట్టగలగుతుందా దేశాన్ని నమ్మమంటారా?

అసలు ఈ చట్టా వ్యాపారులకూ, గుత్త వ్యాపారసంస్థలకూ. పాలక వర్గానికీగల చుట్టరికం అందరికీ తెలిసిన విషయమే గదా! రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాల విషయం చూచినా. ఉప ప్రధాని మొరార్జీ పుత్రరత్నం పుట్టుపూర్వోత్తరాలు విన్నా. ఈ విషయంలో ఎవరికీ సందేహం వుండవలసిన పనిగూడా లేదు. తవుడు తింటూ వయ్యారం దేనికి ? గుత్త వ్యాపారుల్ని అదుపులో పెట్టటం తమకు చేతకాని పనిగా అంగీకరించి ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం సమస్యను పరిష్కరించటం మంచిది.

వీటికితోడు ప్రభుత్వం నిర్బంధ ఉద్యోగవిరమణ పథకాన్ని అమలు జరుపుతోంది ఇది ఉద్యోగులపాలిట భస్మాసుర హస్తం

తాను చేస్తున్న ఈ మహాపాపా లన్నిటికీ పరిహారంగా ఉద్యోగుల్ని యజ్ఞ పశువుల్ని చేయజూస్తోంది ప్రభుత్వం.

ఇకపై ఇది సాగదనే హెచ్చరిక పెట్టెంబరు 19 నమ్మె.

20 లక్షలమందికి పైగా పాల్గొనే-అత్యంత కీలక రంగాలకు సంబంధించిన - ఈ సమ్మె విషయంలో ఆలోచిం చి వైఖరిని అవలంబించకుండా సత్వర పరిష్కారానికి పూనుకోవటం మంచిదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

జూనియర్ కాలేజీలలో బాలికలకు ఉచిత విద్య

హైదరాబాద్, జూలై 25

జూనియర్ కళాశాల స్థాయిలో బాలికలకు ఉచిత విద్యను కల్పించాలని. యిదేవరకు బాలికలు, మహిళల విద్యా రాష్ట్ర సమితి సమావేశం ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

ప్రస్తుతం మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ వరకు బాలికలు విద్యను, ఉచితంగా పొందుతున్నారు. జూనియర్ కాలేజి కొస్తే కూడా 12 సంవత్సరాలు వచ్చుకుంటే కనుక ఉచితవిద్యావకాశాన్ని విద్యార్థినులకు జూనియర్ కళాశాల స్థాయివరకు పెంచాల్సిన అవసరముంది.

బాలికల విద్యకొరకు యీ మేరకైనా సాంఘిక, విద్యావిధానాన్ని వృద్ధిచేయాల్సిన అవసర మెంతైనా వుందని యీ తీర్మానం స్పష్టీకరించింది.

రాష్ట్రంలోని మహిళల విద్యాశాఖలో యిన్చార్జిగా ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను నియమించాలని మరొక తీర్మానం చేశారు. బాలికల, మహిళల విద్యా శాఖ ఉద్యోగాన్సిలర్‌ను తత్వరమే ఏర్పాటు చేస్తారని మహిళల విద్యారాష్ట్ర సమితి చెప్పింది.

ఆకస్మికంగా జిల్లాలో ప్రస్తుతం మహిళా విద్య వెనుకబడిన ప్రాంతాలలో ప్రత్యేకంగా బాలికల హైస్కూళ్లను నిర్మిస్తారు.

ప్రత్యేకంగా ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఒక బాలికల హైస్కూలు వుంటారి. అన్నదే బాలికల ప్రవేశం పెరుగుతుందని మహిళల రాష్ట్ర సమితి తెలియజేసింది.

ప్రభుత్వ ప్రాంతీయ సంస్థలు, రెంటిలోనూ, 25 శాతం, ఉపాధ్యాయ ఉద్యోగాలకు, అర్హతగల అభ్యర్థినులకు కేటాయించాలని కూడా రాష్ట్ర కౌన్సిల్ పేర్కొన్నది.

యీ సిఫారసులను తమరొని, ఎక్కువ మంది ఉపాధ్యాయినులుగా తయారు కావటానికి తగిన ప్రోత్సాహమివ్వ, బాలికల విద్యపై అవకాశాలను కల్పించాలని మహిళా విద్యా రాష్ట్ర సమితి వివరించింది.

హెచ్. యం. టి. విభాగం లాకౌట్ విరమణ

బెంగుళూరు, జూలై 27

ప్రభుత్వ యాజమాన్యంగల హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులు పని చేస్తున్న కర్మాగారం, 8 రోజులు మూతపడిన ఆందోళనకు తెరిగి నేడు పని పునఃప్రారంభించింది.

ఒక కార్మికునికి యాజమాన్యం హెచ్చరిక నోటీసు జారీచేసినందుకు నిరసనగా కార్మికులు పని నిరాకరణ సమ్మె ప్రారంభించిన పరిణామంగా ఈ కర్మాగారాని కి యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది.

జూలై 12 నుండి సమ్మె ప్రారంభమై 17 నుండి లాకౌట్ ప్రకటించబడిన పరిణామంగా ఒక మాసం గడువు ఉద్యోగులకు మూడవ వంతు రు. 2 లక్షల ఎనిగంబలను హెచ్. యం. టి. నష్టపడినట్లు యాజమాన్యం తెలిపింది.

ప్రభుత్వం, యజమాన్యం, కార్మిక ప్రతినిధుల మధ్య జరిగిన త్రైపాక్షిక సమావేశం పరిణామంగా సమ్మెను విరమించారని. లాకౌట్ ఎత్తివేయాలన్న నిర్ణయం జూలై 23న గైకొనబడింది.

పని నిరాకరణ సమ్మెలో పాల్గొన్న వారి పరిస్థితి క్రమశిక్షణా దర్యాప్తు తీసుకోబోవని యాజమాన్యం అంగీకరించింది.

బుడమేరు వంతెన వద్ద రాక పోకలకు అవాంతరాలు: అధికారుల నిర్లక్ష్యం

[మా ప్రత్యేక విలేకరి]

విజయవాడ, జూలై 27

ఇక్కడకు సుమారు 9 మైళ్ళ దూరంలో వున్న - కలకత్తా ట్రంకు రోడ్డు బుడమేరు వంతెనవద్ద నేను లాస్టిక్కు 3 పాన్టూ అంగరాయం కలిగింది. ఇదంతా జరగటం ఈ వర్షాకాలం మొదలయ్యాక దాదాపు 10 వ సారి

బుడమేరుకు ప్రస్తుతం వున్న పాత వంతెనస్థానే, పెద్దదైన కొత్త ఒంతెన నిర్మాణం ప్రారంభమై దాదాపు 3 సంవత్సరాలయ్యింది.

వంతెన పని వగంలోనే వుందిగాని ఎప్రోచ్ రోడ్డు మాత్రం నల్లబట్టిగా దాదాపు సంవత్సరం క్రితమే వేశారు ప్రస్తుతం వున్న తాత్కాలికరోడ్డుపై నం ఎప్రోచ్ రోడ్డుబడ్డల్లు, కొత్త వంతెన స్థానంలోనూ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం వున్న తాత్కాలికరోడ్డు మీదకు రావటం వల్ల పాత వంతెనను విజయవాడ - గుడివాడ వర్తకులు వర్తకులు పెద్ద పొడవు డైవర్షన్ వేశారు.

ఈ డైవర్షన్ రోడ్డును మట్టితో నూరడ్డిస్ లోనూ పోసి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నది. ఈ వర్షానికి రోడ్డంతా గుండుకయం. ఈ రోడ్డుకు రిపేర్లు దాదాపు హర్యమనే చెప్పవచ్చు.

ఈ వర్షాకాలం ప్రారంభం కాగానే ప్రక్కనే వేసిన ఎప్రోచ్‌రోడ్డు నల్లమట్టి డైవర్షన్‌రోడ్డుపైకి కారటం మొదలైనది.

ఈ దాదాపుమట్టితో దారితోడ్డు లారీలు బస్సులు ఆటోలు [illegible] ఆపారమైన నష్టం జరగటం. ప్రయాణీకులు, డ్రైవర్లు, క్లీనర్లు ప్రయాణికులు గాయాలు తగలటం అనేక సార్లు జరిగింది నుమారు 2.30 గంటలకు నేటికెళ్లవాడు దాదాపు ఏలూరువైపు వెళ్లకుండా లారీ ఒకటి ఈ డైవర్షన్‌రోడ్డు మొత్తం బురదతో దారికడ్డంగా పడుకుంటే దాదాపు అనేకం తప్పిపోయాయి డ్రైవరుకు. క్లీనరుకు గాయాలు తగిలాయి

నడిరోడ్డున లారీకి ఎప్రోచ్ రోడ్డును మధ్యగా రోడ్డుని ఇరువైపుల దాదాపు మధ్యలో లారీలు. ఇప్పుడు వెళ్ళవలికి ప్రయత్నించటం, అవి చిక్కుకుని పోవటం వల్ల నేడు రాకపోకలకు 3 పాన్టు అంగరాయం కలిగింది. గంటల తరబడి లారీలు, బస్సులు నిలిచి పోయాయి తోడుగ తుప్పున్న వర్షంలో ఎక్కడనూ వెళ్ళలేకపోయారు ప్రయాణీకులు అన్నట్లు వర్షం తీరం.

వంతెన నిర్మాణాన్ని ఒక ప్రయివేటు కాంట్రాక్టింగ్ సంస్థ మొదలు పెట్టి 9 సంవత్సరాలు. రెండు స్పాన్‌లు నిర్మించి తర్వాత నిర్మాణం మానుకున్నది. నిజానికి వాస్తవానికి ఇరువైపుగా స్థంభం బావులు ఎంతో లోతుగా తీసి ఇసుక పోయాలనే తప్పు ఆ స్థంభం నిర్మాణం పూర్తికానే లేదు. కంట్రాక్టు సంస్థ వస్తుందనే అందరూ రివెట్‌మెంట్ పేరుతో అడిగినట్లు అర్ అండ్ బి శాఖ సంతకాలు చేయటం మొత్తం పని మానుకున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఆర్. అండ్ బి శాఖే వ్యయంగా నిర్మాణం చేపట్టి 8 నెలల తరువాత ఒక స్పాన్ కాంక్రీటు మాత్రం పోసింది. అదంతా పూర్తిగా నిర్మించటానికి సంవత్సరం అలాగే వుంది.

దు. 10 లక్షల ఇప్పుడు బుడమేరు అందరితో ప్రారంభమైన ఈ వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో. పూర్తయ్యేనాటికి ఎంత ఖర్చవుతుందో ఒక అందరూ ఏమీ చెప్పలేకుండా ఉన్నారు.

ఈ రోజుకు ఇప్పుడు. లారీలు పడిపోయాక వుండేటివి. రాకపోకలకు గంటల తరబడి ఆగిపోయాక వుండేటివి. ప్రయాణికుల బాధలు అంగీకరించటం తరచుగా జరుగుతున్నది.

తుంగభద్ర క్రింద చివరి పంటకాల్వకు ప్రారంభోత్సవం

రాయచూర్, జూలై 28

తుంగభద్ర ఇరిగేషన్ ఎత్తం క్రింద కడపటి పంట కాల్వకు మొదటి మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నేడిక్కడ పారంభోత్సవం చేశారు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద నీటి సరఫరా ప్రారంభం అయిన 15 సంవత్సరాల తర్వాత ఈ కాల్వకు యిప్పుడు నీరు వదిలారు. తుంగభద్ర క్రింద పంట కాల్వల్లో ఇది నూట ఆరవ కాల్వ.

మెయిన్ కాల్వలు, పంటకాల్వల కోసం యిప్పటికి మైసూరు ప్రభుత్వం తుంగభద్ర ఎడమ కాల్వ క్రింద రు. 52 లక్షలు ఖర్చు పెట్టింది. కట్టడం గట్టి పర్చటానికి ఇంకా రు. 40 లక్షలు ఖర్చు పెట్టవలసింది.

కాల్వపరిధి భూములకు పైభాగం వరాలలో నీరు అందే విధంగా కాల్వల నిర్మాణం చేసిన రాష్ట్రం మైసూరేనని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు

ఈ సంవత్సరాంతానికి ఎడమ కాల్వ క్రింద అయకట్టు అంతా నీరు అందే వస్తుందని. యిప్పటికే 5 లక్షల 30 వేల ఎకరాలు సాగవుతున్నదని అన్నారు.

కాల్వలకు గండ్లు పెడ్డడం, పంపుల ద్వారా నీళ్ళు తోడటం వంటి పనులకు రైతులు పాల్పడితే ప్రమాదం గట్టి శిక్షలు తీసుకుంటుందని హెచ్చరించారు

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు

10 రోజుల్లో లోక్‌సభ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 27

రాజకీయ ప్రయోజనాలకు కంపెనీల విరాళాలను నిషేధించే విషయం పదిరోజులలో లోక్ సభ ముందుకు రానున్నదని తెలియవచ్చుతున్నది

ఈ విషయాన్ని పరిశీలించేందుకు లోక్ సభ కార్యకలాపాల సలహా కమిటీ నాలుగు గంటల వ్యవధిని కేటాయించింది. బహుశా ఆగస్టు 5 10 తేదీలలోగా ఇది సభముందుకు రావచ్చు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో అమోదంపొందిన పేటెంటుల విషయమై తర్జుమా తేలాలని పాలకమండలివారి మంత్రి శ్రీ సత్యనారాయణ అలీ అహ్మద్ వాంఛిస్తున్నారు అయితే ఇంతవరకు ఇందుకు వ్యవధిని కేటాయించలేదు

కంపెనీల విరాళాలను నిషేధించే బిల్లు ప్రతిపాదనలో రాజకీయ పార్టీలకేగాక రాజకీయ ప్రయోజనాలకై వ్యక్తులకు కూడా కంపెనీల విరాళాలివ్వడాన్ని నిషేధిస్తున్నారు. దీని ప్రకారం విరాళాలు పొందే అధికారం వ్యక్తులకు కూడా వుండదు.

ఈ అంశ ప్రభుత్వానికి, రాజ్యాంగ సంస్థలకు వర్తించదు.

ఈ బిల్లు దగ్గరకు వచ్చినప్పుడు ప్రభుత్వం కనీసం కొంతకి తేలాలని కొన్ని ప్రతిపక్షాలు గట్టిగా డిమాండ్ చేయగలవని భావించి అడుగుతున్నది.

మూసీ ఆక్విడెక్టు ప్రారంభం

(1 వ పేజీ తరువాయి)

అర్ధ సారక నాగార్జున ప్రాజెక్టుకు 251380 తరవరకు కిలోమీటర్ల పైభాగంలో నీటి విల్వ ప్రాంతం గండు 14 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయటానికి యీ ప్రాజెక్టు ఉద్దేశించబడింది

కాల్వ మేడా యిక్కడ 400 మెగావాట్ల మేరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు.

నాగార్జునసాగర్ కుడి కాల్వపేరు జవహర్ కాల్వ. ఇది గుంటూరు జిల్లా గుండా ప్రవహిస్తుంది.

ఎడమ కాల్వపేరు లాల్‌బహదూర్ కాల్వ లాల్‌బహదూర్ కాలువ నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుండి ఇదువరకే 9.75 మీటర్ల నీరు సరఫరా ప్రవహిస్తుంది.

ఈ కాలువ అనేక రోడ్లు దాటుతుంది. కొండలు ప్రక్కగానూ ప్రవహిస్తున్నది. 19 3 కి. మీటరువద్ద యీ కాలువ హోలియా నది మీదుగా ఒక అక్విడెక్టువ్వారా ప్రవహిస్తున్నది 35 4 కిలోమీటరువద్ద ఒక లోలెవెల్ క్రాసింగ్ వద్దవ్వారా దేవులపల్లివాగును కలుసుకొంటుంది.

చిన్న వ్లయర్ నదిమీదుగా ఒక అక్విడెక్టువ్వారా యీ కాలువ ప్రవహిస్తున్నది. 75. 4 కిలోమీటరువద్ద మూసీనదిపై ఒక అక్విడెక్టు ద్వారా యీ కాలువ ప్రవహించగలదు.

1968 వరకు ఈ కాలువ 71 కిలోమీటరు వరకు నిర్మితమైంది. దీని వలన 41 వేల హెక్టార్ల భూమికి నీరు పారుతుంది. 1969 నాటికి 8100 హెక్టార్లకు అదనంగా నీటి పారుదల జరగటానికి కాలువ 6 నుండి 10 డిక్రీల వరకు నిర్మాణం సాగుతోంది.

ఇంజనీరింగ్ సర్వే, భూమిసర్వే, వ్యవసాయ అర్థశాస్త్ర, సామాజిక అర్థశాస్త్ర సర్వేలు జరుపబడ్డాయి. స్థానికసర్వేలు. కాలువల నిర్మాణం, మెట్టలైన కార్యక్షేత్రాలను సమస్యను పరిష్కరిస్తూ దాం. కాలువల నిర్మాణాన్నిగూడా ఏకకాలంలో జరుపుతున్నారు.

ఈ కాలువల్వారా నీటిపారుదల సౌకర్యం కలగటంవల్ల 8 లక్షల 30 వేల హెక్టార్ల భూమి లోను 1967 నాటికి పూర్తయిన ఎడమవైపున 2 లక్షల 60 వేల హెక్టార్లభూమికి నీటిపారుదల సౌకర్యం కలిగింది.

ఈ రెండు కాలువలకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 1967 ఆగస్టు 4 న ప్రారంభోత్సవం చేశారు.

1968 లో మూసీ ఆక్విడెక్టు నిర్మాణం పూర్తవటం నాగార్జున ప్రాజెక్టు నిర్మాణంలో ఒకదశ కేవలం. దీనితో నల్గొండజిల్లాలో హుజూర్‌నగర్ తాలూకాలో నీటిపారుదలకు గురైన 8100 హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం లభిస్తుంది.

ఘరక్కా బ్యారేజి

బైటిజోక్యం అవసరం లేదని మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 26

ఘరక్కా బ్యారేజి సమస్యపై భారత-పాక్ చర్చల్లో మూడవ దేశాన్ని అనుమతించే అవసరం లేదని నేడు లోక్‌సభలో నీటి పారుదల శాఖామంత్రి శ్రీ డాక్టరు కె. యల్. రావు సభ్యులకు నిర్దిష్టమైన హామీ యిచ్చారు.

ఘరక్కా బ్యారేజీని నీటి మళ్ళింపు గురించే వివాదంతో పాక్ తన భూభాగంలో ఏదైనా కట్టడాన్ని నిర్మించేందుకు భారత్ అనుమతించబోదని అయన స్పష్టపరిచారు.

ఈ బ్యారేజివల్ల గంగానది నీరు హుగ్లీకు నీరోతు పెంచేందుకు ఉపయోగపడుతుంది. ఈ నీటి లోతు పెంచటంవల్ల నౌకలు తేలగలిగేలా సముద్రానికి సులభంగా వెళ్ళగలవు.

సింధునది జలాల వివాదాన్ని పరిష్కరించుకున్న పద్ధతిలోనే పొరుగువారంగా కూర్చుని నదీజలాల వివాదాన్ని పరిష్కరించుకోవాలని మాత్రమే సోవియట్ ప్రధాని కోసిగిన్ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి లేఖరాశారని ఇటువంటి అభిప్రాయాన్ని ఎవరైనా వ్యక్తంచేస్తారని శ్రీ రావు సభ్యులకు స్పష్టపరిచారు. సోవియట్ ప్రధాని రాసిన లేఖను తప్పుగా అర్థం చేసుకోవద్దని అయన అన్నారు.

ప్రాజెక్టు పని చాలా మందకొడిగా జరుగుతున్నదని శ్రీ ఎన్. పి. నాయుడు (కాం) తెలిపింది వాస్తవంకాదనీ ఎత్తకం ప్రకారం అని 1970 జూన్ వరకు పూర్తవాలని వున్నదనీ. అయితే ఒక సంవత్సరం ముందుగానే అదిపూర్తి అవుతుందని మంత్రి అన్నారు. గంగానది నీటిని హుగ్లీనదికి ప్రవహించేలేనిని నవాబా మంత్రిత్వశాఖ త్వరలోనే చేపడుతుంది అని శ్రీ రావు అన్నారు.

మొదటిసారిగా ఉభయసభల వివిధ మధ్య జరిగిన చర్చల్లో గంగానది నీరు 3000 క్యూసెక్కుల కాలాలని పాక్ నిర్ణయించింది. తరువాత దానిని 40000 క్యూసెక్కులకు పెంచింది. పాక్ కోర్కెలకు అంతు పొంతు లేకుండా వుంది. ఇంత పరిమాణం నీరు పాక్ తీసుకుంటే దానికి మంచిన్నా చెడుపే ఎక్కువగా జరుగుతుందని మంత్రి అన్నారు.

గంగానది భారతదేశానిది. అందరూ చూస్తే ఇంకా ఈసమస్యపై చర్చ జరుపవలసిన అవసరము లేదని అయన అన్నారు.

వినోద యాత్రలకు ఎయిర్ కండిషన్ కార్లు, బస్సులు

మద్రాసు, జూలై 26

మద్రాసు రాష్ట్రంలోని వినోద యాత్రికుల సౌకర్యార్థం ఎయిర్-కండిషన్డ్ బస్సులు కొనడానికి భారత వినోద యాత్రికుల అభివృద్ధి కార్పొరేషన్ మద్రాసు ప్రభుత్వానికి తెలియ జేసింది

ఈ సంస్థలోని కార్పొరేషన్ ఎయిర్ కండిషన్ బస్సులను రెంటిని. కొనుగోలు మూడింటిని ప్రవేశపెట్టనున్నదని మద్రాస్ కార్మికమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడిక్కడ శాసనసభకు విలేకరులకు తెలియజేశారు.

జిల్లా సప్లయి అధికారిగా మంత్రి అసిస్టెంట్ నియామకం

పంజాబ్ లో గిల్ ప్రభుత్వ దుర్చర్య

చండీగఢ్ జూలై 26

గిర్ ప్రభుత్వం ప్రవర్తిస్తున్న ఆత్రత పక్షపాతంలో తాజా ఉదంతం ఒకటి వెల్లడైంది.

గిర్ మంత్రివర్గంలో ఆహార, పౌరసరఫరాల మంత్రి మహాజన్ రాంప్రకాష్ తన అసిస్టెంటు బన్ రమేష్ చంద్రశర్మను, ఒక జిల్లాకు సప్లయి అధికారిగా నియమించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఈ నియామకం చేయబడింది. అది గెజిటెడ్ పోస్టు. అలాంటి పదవికి మంత్రి తన అసిస్టెంటుని నియమించటం పూర్తిగా ఆత్రత పక్షపాతం.

బహుశా గిర్ ప్రభుత్వ దుర్చర్యలలో ఇది ఆఖరిది కావచ్చు. కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం పైకం గిర్‌తో విసుగెత్తిపోయిందని, త్వరలో ఆ ప్రభుత్వానికి కాంగ్రెసు తోడ్పాటును ఉపసంహరించి వేయనుందని రాష్ట్రవర్గాల సమాచారం అనుకుంటున్నారు

యు. పి. లో వరదల ఉధృతి

లక్నో, జూలై 26

ఉత్తరప్రదేశ్‌లోని 8 జిల్లాల్లో 250 గ్రామాలు వరదలకు గురయి 4 లక్షల ఎకరాలకుపైగా పంట మునిగిపోయాయి.

బారాబంకీ పట్టణానికి 18 మైళ్ళ దూరంలోవున్న ఎర్లిన్ వంతెన దాటుతూ ఒక లారీ నిన్న ప్రమాదానికి గురయి దాటి యిప్పటికీ పొంగుతూనేవుంది.

వరదల ఉధృతంగా వున్న బుర్హీగండక్, కరియాలా గిర్వా, రాప్తి, దేవహా నదుల నీటిమట్టం కొంతవరకు తగ్గినట్లు కొన్ని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

బారాబంకీ, దేవరియా, జౌన్పూర్, షాజహాన్‌పూర్, ఏటావా, బదాయున్, పిలిభీత్, మీరట్ జిల్లాలు వరదలకు గురైనాయి.

తిమోరియా జిల్లాలోని హెల్గా, రాప్తి, నదుల ఉధృతివల్ల 8 గ్రామాలలో 900 ఎకరాల ప్రాంతం దెబ్బతిన్నాయి. సాలెంపూర్ తహశీల్‌లోని మరి 32 గ్రామాలలో 282 వేల ఎకరాలు నీటిపాలయినట్లు యాయి.

వరదల్లవలనవల్ల పాదాన్ తహసీల్‌లో బుర్హా, గండక్, బూడ్రీ నదులుపొంగి మొత్తం ఎకరాల విస్తీర్ణంగల 3 గ్రామాలు నాశనమైపోయాయి.

బారాబంకీ జిల్లాలోని ఘాగానది నిన్న పొంగడంవల్ల 26 వేల 64 ఎకరాల పంట భూమితోపాటు 1 31 వేల ఎకరాలు మునిగిపోయాయి. 15 వేల 455 మందికి ఆశ్రయం తగిలింది.

లఖింపూర్ ప్రాంతం మునిగిపోవటంవల్ల ఎడతెరపిన దాటడం జరుగుతున్నది. ఈ జిల్లాలో మొత్తం 814 ఎకరాల్ప్రాంతంలోని 41 గ్రామాలలో 2,836 జనాభా యీ వరదల వల్ల దెబ్బతిన్నారు.

బెమెట్రా జిల్లాలోని షాజహాన్‌పూర్, బసెట్రా నది రాంగంగ ఉప్పొంగటవల్ల 63 ఎకరాలు చుట్టూవున్న 3 గ్రామాలు దెబ్బతిన్నాయి.

పీలీభీత్ తహశీల్‌లోని భాగ్యూర్‌నది వల్ల 10 వేల జనాభాగల 20 గ్రామాలలో వరద ప్రభావం తగిలింది.

చర్చలు అసాధ్యం

(1వ పేజీ తరువాయి)

గుం. కార్మికులసమాఖ్య నాయకుడు శ్రీయుతుడు యస్. మహాజన్. జి ఫ్యాక్టరీలలో సంప్రదించినకొద్దులో అభివృద్ధి కలిగించే రైల్వే మెన్స్ ఫెడరేషన్ నాయకుడు శ్రీ జె పి. బాబే గతవారం ఈ విషయాన్ని ప్రకటించారు.

పరస్పర గౌరవం సమస్యపై మంత్రులను కలుసుకొని చర్చలు జరిపేందుకు సంయుక్త సమావేశాల యంత్రాంగంలో పోస్టుమెన్ స్టాఫ్ కమిటీ అధ్యక్ష మివ్వలేకు కమిటీ కన్వీనర్ శ్రీ బాబే చెప్పారు. సంయుక్త సమావేశాల యంత్రాంగం నిబంధనావళిని పరస్పర గౌరవం విషయమై ప్రత్యేకంగా పేర్కొనలేదు అయన అన్నారు

పరస్పర గౌరవం విషయమై సుప్రీంకోర్టు అభిప్రాయానికి సంపాదించి ప్రభుత్వం ధృవీకరణ తెలియచేస్తున్నది.

సెప్టెంబరు 19 వ తేదీ తర్వాత మూడు వారాల కేంద్ర ఉద్యోగులు సంఘాలు ఇదివరకే ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

రైల్వే రవాణాలో ఆహార ధాన్యాలకు అపారనష్టం

రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, జూలై 27

వర్షాల వలన చెడిపోయిన ఆహార ధాన్యాలు రైల్వే రవాణాను అనుమతిస్తుండటం ఎక్కువగా నేటి రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలోప్రస్తావించబడినది.

శ్రీ చిత్తరంజన్ తదితరులు ప్రశ్నను ఆహార సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే సమాధానమిస్తూ మే జూన్ మాసాలలో వంకాణు హర్యానాలలో అనుకున్న మొత్తాలకు మించి ఎక్కువగా ఆహారధాన్యాలను సేకరించడం జరిగింది. పై కన్నవారు వాగన్లలో రవాణా చేయడం వలన యిబ్బంది కలిగిందని చెప్పారు.

వ్యవసాయ పరపతి పథకాల వ్యాహం

జాతీయ పరపతిమండలి పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 27

వ్యవసాయ పరపతి ఎత్తకాలు అనుసరపరచటంలో అన్ప్రాంతాలకు సంబంధించి అనుసరణకాలం సంబంధించి తీసుకోవలసిన వైఖరిని జాతీయ పరపతి మండలి పరిశీలిస్తున్నది.

ప్రస్తుతంవున్న పనులు పనులకు త్వరగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచవలసిన అవసరాన్ని దృష్టిలో వుంచుకొని యీ విషయంలో అనుసరించవలసిన వైఖరిని పరిశీలిస్తున్నాం.

పై ఎత్తకాలలో గ్రామీణాంతాల విద్యుద్దీకరణ, మైనర్ ఇరిగేషన్ ఎత్తకాలుగూడా వున్నాయి.

వ్యవసాయానికి యితర కార్యక్రమాలకు యిస్తుండటం కారణంగా మొత్తం డబ్బు ఆర్థికసంస్థలు యిచ్చే పరిస్థితిలో లేదనికూడా తెలుస్తున్నది.

మద్య నిషేధంపై తీవ్రవాగ్యుద్ధం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో

న్యూఢిల్లీ, జూలై 28

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో దేశవ్యాప్తంగా మద్యపాననిషేధాన్ని ప్రవేశపెట్టే సమస్యపై అనుకూలంగానూ, వ్యతిరేకంగానూ తీవ్రవాగ్యుద్ధం జరిగింది.

ఈ సమస్యపై సుదీర్ఘ చర్చ జరుగుతుందని తెలుస్తోంది. నిజానికి సర్వసభ్య సమావేశం సమస్యపై అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని దీనివల్ల ప్రజలలో

జెకోస్లావేకియాలో తీవ్రమైన మార్పులు, అనేక సమస్యలపై తర్జన భర్జనలు

ప్రాగ్‌నగరంలో వందలకొలది ప్రాచీన గోపురాలు, సుందరమైన వీధులు, వేసవికాలపు సూర్యరశ్మికి దేదీప్యమానంగా ప్రకాశిస్తూ వున్నాయి. వేల కొలది ప్రాగ్ నగర ప్రజలు తమ తమ పనులు చూచు కోడానికై వీధులలో అటు ఇటు తిరుగుతూ వున్నారు. బస్సులు యూరపు దేశాల నుండి వచ్చిన వినోద యాత్రికులు స్వేచ్ఛగా వీధులలో తిరుగుతున్నారు. సాయంత్రం వేళ వివిధ రకాల దుకాణాలు పడుకులతోను, విద్యుత్ దీపాలతోను కళకళ లాడుతూ వున్నాయి.

ప్రాగ్ నగరంలో గెడ్డాలు, మీసాలు పెంచుకొన్న హిప్పీలు కూడా వున్నారు. వీరు ప్రాగ్ నగరానికి చెందిన యువకులు. వీరిని చూస్తే భారతదేశంలోని సాధువులు జ్ఞప్తికి వస్తారు.

నగరంలో సాధారణ పరిస్థితి

ప్రాగ్ నగరంలో ప్రజలు సామాన్య దుస్తులను ధరించి వున్నారు. ఉద్రిక్త పరిస్థితులు ఎక్కడా గోచరించడం లేదు. సామాన్యంగా ప్రజలు కాఫీహౌటల్సులో వార్తాపత్రికలను చదివిస్తూవుంటారు. వివిధ పరిస్థితులపై చర్చలు జరుపుతూ వుంటారు. అయినప్పటికీ వారిలో ఉద్రిక్త పరిస్థితులు ఏమీ గోచరించడం లేదు.

జెకోస్లావేకియా సోవియట్ మార్గం నుండి వైదొలగే పరిస్థితి ఏమీ గోచరించడం లేదు. సోవియట్ వ్యవస్థను సమూలాత్మకంగా తీర్చిదిద్దడానికి ఆ దేశ నాయకులు ప్రయత్నిస్తున్నారు. అవన్నీ మార్పులన్నీ రాజ్యాంగబద్ధంగాను, ప్రజాస్వామిక పద్ధతుల్లోను, క్రమంగా తీసుకొని రాబడుతూన్నాయి. ఆ దేశంలో విప్లవ వ్యతిరేక శక్తులు ఎదురుదాడిచేసి పరిస్థితిని కూడా ఏమీ గోచరించడం లేదు. ఇదే ఆ దేశంలోని ప్రజల ఆందోళన పడకుండా వుండడానికి ప్రధాన కారణంగా వారు గోచరించాయి.

నూతన మార్పుకోసం తహతహ

పత్రికా రచయితగా నా దృష్టిని వార్తా పత్రికలపైకి మళ్ళించాను. ప్రతిరోజూ అను, ఏడు పత్రికలను కొని, చదివేవారిని. యీ పత్రికల్లో వివిధ మనస్తత్వాలకు చెందిన ప్రజల మనోభావాలు ప్రతిబింబిస్తూవున్నాయి. వేలకొలది ప్రజలు తర్పుల్లో పాల్గొంటూ వున్నారు. కాని, అధిక సంఖ్యాక ప్రజలు పార్టీల్లోను, ప్రజాసంఘాల్లోను, పరిపాలనలోను, న్యాయస్థానాల్లోను ప్రజాస్వామికమైన మార్పులను ప్రవేశపెట్టాలని కోరుతూ వున్నారు. దేశ పాలనలో పెరెస్ట్ పద్ధతిని కోరుతూ వున్నారు.

ఇంతవరకూ ఆర్థిక రంగంలో ఏర్పడిన వైపరీత్యాలను, పరిపాలనా రంగంలోను, న్యాయస్థానాల్లోను అమలుజరుపబడిన అక్రమ తర్పులను, అన్యాయాలను వార్తా పత్రికలు నిశితంగాను, స్వేచ్ఛగాను విమర్శిస్తూ వున్నాయి. ప్రభుత్వం స్వాధీనంలోవున్న రేడియో, టెలివిజన్ సంస్థలుకూడా గతంలో అమలుపర్చబడిన ప్రజా వ్యతిరేక తర్పులను నిశితంగా విమర్శిస్తూ వున్నాయి.

వివిధరంగాల్లో మార్పులు ఇంకా త్వరగా జరగాలని యువకులు, విద్యార్థులు, రచయితలు, మేధావులు కోరుతూ వున్నారు గత జనవరినెలలో జెక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశం జరిగిన తరువాత అనేక మైన మార్పులు ప్రవేశ పెట్టబడ్డాయి.

డాక్టర్ ఝువాగో జేమ్సుబాండ్ కూడాను

ఒకయువజన పత్రిక రచయిత పాస్టర్ నక్ విరచితమైన డాక్టర్ ఝువాగో నవలను (ఈ నవల రష్యాలో నిషేధించబడింది) సీరియల్‌గా ప్రచురించబోతూవుంది. సోవియట్ పార్టీ పత్రిక రచయిత 'సోవెట్స్కోయా' ఇవాన్ స్టెమింగ్. జేమ్సు బాండ్ నవల 'డాక్టర్‌నో' ను సీరియల్‌గా ప్రచురిస్తూవుంది. ఇంతయితే పత్రిక 'లిటరేరిస్కీ. ఐజాక్ డ్యుట్సిచర్ రచించిన 'అన్ ఫినిష్డ్ రెవల్యూషన్' అను నవలను సీరియల్‌గా ప్రచురిస్తూ వుంది.

సోవట్ రెమ్యూనరేటిక్ పార్టీని పునరుద్ధరించాలని లేదా జాతీయ ఐక్యసంఘటనకు ప్రతిపక్షంగా ఒక నూతన పార్టీని స్థాపించడానికి అవకాశం కల్పించాలని, లేదా విద్యార్థి, కార్మిక సంఘాలు స్వతంత్రంగా వ్యవహరించాలని కొందరు కోరుతూ వున్నారు.

ప్రతి ఎడం ఏర్పడాలని కోరుతున్నారే గాని దానియొక్క నిర్దిష్ట రూపాన్ని మాత్రం ఎవరూ తెలపడం లేదు అదే విధంగా పత్రికల్లో వచ్చే కొన్ని వార్తలు అవక తవకలుగా వున్నాయి. ఇవి అన్ని భవిష్యత్తులో క్రమపడవచ్చు. వర్తమాన సామాన్య రూపంలో జరుగుతున్నాయిగాని, నిర్మాణ రూపంలో జరగడంలేదు. కొందేశ్యకు ఐక్యపడేవారు ఆదవుంలోనికి పోవద్దని పార్టీ నాయకులు గూడ్‌జెక్ హెచ్చరించడం కూడా జరిగింది. జెక్ నాయకులు ఆగాపూరితంగా వున్నారు. వారు ప్రస్తుతం తమ దేశంలో తలెత్తిన సమస్యల నన్నింటినీ సమంజసంగా పరిష్కరించుకోగలమని భావిస్తున్నారు.

మార్పు అనివార్యం

జెకోస్లావేకియా దేశంలోవున్న సోషలిస్టు వ్యవస్థపైన కమ్యూనిస్టుపార్టీపైన దేశంలోని కొన్ని అభివృద్ధి నిరోధక శక్తులు దాడి చేస్తూ వున్నాయి. ఈ శక్తులు తలెత్తటానికి ప్రధాన కారణం గతంలో పరిపాలనా విధానంలో అమలుపర్చబడిన తప్పుడు పద్ధతులే. పరిపాలనా వ్యవస్థను సరిచేస్తడం ద్వారానే, ఈ దుష్ట శక్తులను అణదాలని జెక్ నాయకులు భావిస్తున్నారు.

నూతన రూపంలో పార్లమెంట్

పార్లమెంటు భవనం పునర్నిర్మించబడుతూవుంది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ప్రాగ్ నగరంలో చర్చిత ప్రత్యేక కెక్కిన స్పానిష్ భవనంలో జరుగుతూ వున్నాయి. నేను పెక్కు సమావేశాలకు హాజరు అయ్యాను. పత్రికలు స్వేచ్ఛగా మాట్లాడుతున్నాడు. కొంతమంది తీవ్రవాదులకు సవరణలను సూచిస్తూ వున్నారు. మరి కొందరు వ్యతిరేకంగా ఓట చేస్తూ వున్నారు.

"పార్లమెంట్ సంగీతసభ కాదు. సభ్యులు గాయకులు కాదు. వివిధ దృక్పథాలకు చెందిన సభ్యులు స్వేచ్ఛగా తమ భావాలను వెళ్ళబెందడానికి అవకాశం వుండాలి. ఇతరులు వాటిని సహనంతో వినాలి, ప్రజాస్వామ్యంలో ఇదిఅనివార్యం" అని జెక్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'రూడెప్రావో' తెలియచేసింది.

జూన్ 28 న జరిగిన పార్లమెంట్ పత్రిక సెన్సార్ షిప్పును తొలగించాలన్న ప్రతిపాదన పత్రిక చింది. అ మరుసటి రోజునే 60 కి పైకా కరపత్రాలు ప్రచురించబడ్డాయి.

మాస్కోలో విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి. మసూద్ ఆలీఖాన్ ఇటీవల తొమ్మిది రోజులపాటు జెకోస్లావేకియా రాజధాని ప్రాగ్‌లో పర్యటించారు. పెక్కుమంది కమ్యూనిస్టుపార్టీ, కార్మికసంఘాల, యువజనసంఘాల నాయకులతోను, పత్రికా విలేకరులతోను, సామాన్య ప్రజలతోను జెకోస్లావేకియాలో తలపెట్టిన నూతన ప్రజాతంత్ర మార్పులను గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల పదవులనుండి తొలగింపబడిన ప్రముఖ నాయకులతో కూడా సంభాషణలు జరిపారు. ఈ వ్యాసకర్త ఇంతకుపూర్వం ఎనిమిది సంవత్సరాలు జెకోస్లావేకియాలో వివసించారు. జెకోస్లావాకియాలో ప్రస్తుతం తలపెట్టిన ప్రజాస్వామిక మార్పులనుగూర్చి, దానిపై జరుగుతున్న వాద, ప్రతివాదాలను గూర్చి మా విలేకరి వ్రాయనున్న వ్యాసాలలో ఇది మొదటిది —సం॥

'సోవెట్స్కోయా' ఇవాన్ స్టెమింగ్. జేమ్సు బాండ్ నవల 'డాక్టర్‌నో' ను సీరియల్‌గా ప్రచురిస్తూవుంది. ఇంతయితే పత్రిక 'లిటరేరిస్కీ. ఐజాక్ డ్యుట్సిచర్ రచించిన 'అన్ ఫినిష్డ్ రెవల్యూషన్' అను నవలను సీరియల్‌గా ప్రచురిస్తూ వుంది.

సోవట్ రెమ్యూనరేటిక్ పార్టీని పునరుద్ధరించాలని లేదా జాతీయ ఐక్యసంఘటనకు ప్రతిపక్షంగా ఒక నూతన పార్టీని స్థాపించడానికి అవకాశం కల్పించాలని, లేదా విద్యార్థి, కార్మిక సంఘాలు స్వతంత్రంగా వ్యవహరించాలని కొందరు కోరుతూ వున్నారు.

ప్రతి ఎడం ఏర్పడాలని కోరుతున్నారే గాని దానియొక్క నిర్దిష్ట రూపాన్ని మాత్రం ఎవరూ తెలపడం లేదు అదే విధంగా పత్రికల్లో వచ్చే కొన్ని వార్తలు అవక తవకలుగా వున్నాయి. ఇవి అన్ని భవిష్యత్తులో క్రమపడవచ్చు. వర్తమాన సామాన్య రూపంలో జరుగుతున్నాయిగాని, నిర్మాణ రూపంలో జరగడంలేదు. కొందేశ్యకు ఐక్యపడేవారు ఆదవుంలోనికి పోవద్దని పార్టీ నాయకులు గూడ్‌జెక్ హెచ్చరించడం కూడా జరిగింది. జెక్ నాయకులు ఆగాపూరితంగా వున్నారు. వారు ప్రస్తుతం తమ దేశంలో తలెత్తిన సమస్యల నన్నింటినీ సమంజసంగా పరిష్కరించుకోగలమని భావిస్తున్నారు.

మార్పు అనివార్యం

జెకోస్లావేకియా దేశంలోవున్న సోషలిస్టు వ్యవస్థపైన కమ్యూనిస్టుపార్టీపైన దేశంలోని కొన్ని అభివృద్ధి నిరోధక శక్తులు దాడి చేస్తూ వున్నాయి. ఈ శక్తులు తలెత్తటానికి ప్రధాన కారణం గతంలో పరిపాలనా విధానంలో అమలుపర్చబడిన తప్పుడు పద్ధతులే. పరిపాలనా వ్యవస్థను సరిచేస్తడం ద్వారానే, ఈ దుష్ట శక్తులను అణదాలని జెక్ నాయకులు భావిస్తున్నారు.

నూతన రూపంలో పార్లమెంట్

పార్లమెంటు భవనం పునర్నిర్మించబడుతూవుంది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ప్రాగ్ నగరంలో చర్చిత ప్రత్యేకకెక్కిన స్పానిష్ భవనంలో జరుగుతూ వున్నాయి. నేను పెక్కు సమావేశాలకు హాజరు అయ్యాను. పత్రికలు స్వేచ్ఛగా మాట్లాడుతున్నాడు. కొంతమంది తీవ్రవాదులకు సవరణలను సూచిస్తూ వున్నారు. మరి కొందరు వ్యతిరేకంగా ఓట చేస్తూ వున్నారు.

"పార్లమెంట్ సంగీతసభ కాదు. సభ్యులు గాయకులు కాదు. వివిధ దృక్పథాలకు చెందిన సభ్యులు స్వేచ్ఛగా తమ భావాలను వెళ్ళబెందడానికి అవకాశం వుండాలి. ఇతరులు వాటిని సహనంతో వినాలి, ప్రజాస్వామ్యంలో ఇదిఅనివార్యం" అని జెక్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'రూడెప్రావో' తెలియచేసింది.

జూన్ 28 న జరిగిన పార్లమెంట్ పత్రిక సెన్సార్ షిప్పును తొలగించాలన్న ప్రతిపాదన పత్రిక చింది. అ మరుసటి రోజునే 60 కి పైకా కరపత్రాలు ప్రచురించబడ్డాయి.

రాడాయె నేరేడు!

— రెడ్డిరోయిన వెంకటేశ్వర్లు

దుమారం లేపిన ప్రకటన

ఈ ప్రకటన వెను వెంటనే పెద్ద వ్యతిరేక బయలుదేరింది. దేశ వ్యాపితంగా తర్పులు జరుగుతున్నాయి. ఈ ప్రకటన వెలువడినరోజునే పార్లమెంటులో దేశంలో తీసుకొని రావలసిన నూతన మార్పులపై తర్పు జరుగుతూవుంది. అట్టి సమయంలో నేను పార్లమెంటులోనే ఉన్నాను.

ఈ ప్రకటన అభివృద్ధి నిరోధకమైన తిరుగుబాటుకు బహిరంగ పిలుపు అని, ప్రజాస్వామిక సంఘాను పెడదోవ పట్టిస్తూందని, పెటీ బూర్జువా శక్తులు దేశంలో తలెత్తడాన్ని సహించరాదని, సోషలిజం కోసం పోరాడిన శక్తులు ఈ ప్రకటనను గర్హించాలని జనరల్ సామ్యూల్ కోడే పార్లమెంటులో ఈ ప్రకటన్ను తీవ్రంగా విమర్శించారు. కొత్తై విమర్శను పార్లమెంటు సభ్యులందరూ హర్షించారు.

విషాదకరమైన వ్యాసం

పార్లమెంటు విరామ సమయంలో నేను ఒక జెక్ పత్రికా విలేకరితో మాట్లాడుతూవున్నాను. ఆ సమయంలో పార్లమెంట్ స్పీకర్ వ్లాడిమీర్ మాతోనంటాడిస్తూ పత్రికలపై సెన్సార్‌షిప్‌ను తొలగించిన మరుసటి దినమే వెలువడిన విషాదకరమైన వ్యాసం అని 'రెండు వేల మాటలు' వ్యాసాన్నివిమర్శించారు. విరామ సమయంలో ఈ వ్యాసంపై ఐక్యసంఘటన నాయకుల మధ్య సంభాషణలు కూడా జరిగాయి.

పార్లమెంట్ సమావేశమైన వెంటనే స్పీకర్ మాట్లాడుతూ జనరల్ కోడ్జే ప్రకటన చాలా ముఖ్యమైనదని, పత్రికల్లో వెలువడిన వ్యాసంపై సత్యాలు తర్పించాలని స్పీకర్ అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఖండన

కమ్యూనిస్టుపార్టీ, ఐక్యసంఘటన, సోషలిస్టు జెకోస్లావేకియా తీసుకొన్న నూతన సంధాను 'రెండు వేల మాటలు' వ్యాసం అత్యంత ప్రమాదకరమైనదని జూన్ 23 న జెక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రెసీడియం ఒక ప్రకటన చేసింది. ఈ వ్యాసం జెకోస్లావేకియాలో అమలులో వున్న ప్రభుత్వ వ్యవస్థను, సాంఘిక వ్యవస్థను, ప్రజా సంఘాలను తారుమారు చేయునని యిచ్చిన పిలుపు అని 'బాధ్యత రహితమైన రాజకీయ పిలుపు' అని పార్టీ ప్రెసీడియం విమర్శించింది. కాని, ఈ వ్యాసంపై సద్భావంతో సంతకాలు చేసిన వారిని శత్రువుగా పరిగణించడం లేదని ప్రెసీడియం తెలియచేసింది.

జెక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనవరి నెలలో సమావేశమై తీసుకొన్న నిర్ణయాలు బాధ్యతాయుతమైనవని, జెకోస్లావేకియా నూతనరాజకీయమార్పులకోసం జరుపుతూన్నట్టి పైదారి చేసేవారని ఎదుర్కొనుచు కమ్యూనిస్టులకు, ఐక్యసంఘటన కార్యకర్తలకు, కార్మిక కర్షకులకు, మేధావులకు, యువకులకు - అన్నిరకాల ప్రజలకు ప్రెసీడియం పిలుపు ఇచ్చింది.

ఐక్యసంఘటనకూడా 'రెండువేలమాటలు' వ్యాసాన్ని వికటంగా విమర్శించింది. జెకోస్లావేకియాలో నేడు ప్రజాస్వామ్యంవైపు అతిక్లిష్టమైన నిర్ణయాత్మకమైన మార్పు జరుగుతూవుందని ఈ మార్పును రాజకీయంగా బాధ్యతాయుతంగా కొనసాగించాలని, ఈ మార్పులో యావత్ ప్రజలు భాగస్వాములు కావాలని ఐక్య సంఘటన ఒక ప్రకటన చేసింది.

జెక్ ప్రధాని ఓర్‌డ్రిచ్ పెర్నిక్ ఈ వ్యాసాన్ని ప్రభుత్వం తరపున ఖండించారు ఈ వ్యాసం దేశ పురోగాభివృద్ధిని పీడన పడుతుందని దేశంలో గందరగోళాన్ని సృష్టిస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాసకర్తయితలు కోరిన, కోరక పోయిన వారు చేసిన పనివల్ల దేశంలోని మితవాదులు అతివాదులు రెచ్చిపోతారని, జనవరి పూర్వానాటి పరిస్థితులు తిరిగి ఏర్పడుతాయని, జనాస్లావేకియా ప్రజలు ఈ మార్పును సహించరని ఆయన అన్నారు.

ఈ వ్యాసాన్ని కమ్యూనిస్టుపార్టీ, ఐక్య సంఘటన, ప్రభుత్వం తీవ్రంగా విమర్శించడం వల్ల ఈ వ్యాసం పై దేశవ్యాపితంగా తీవ్రంగా చర్చలు జరిగాయి. వ్యాసాన్ని అనుకూలంగాను, వ్యతిరేకంగాను ధారావాహికంగా ప్రకటనల పత్రికల్లో ప్రకటించబడ్డాయి.

ఈ వ్యాసాన్ని కేంద్ర కార్మిక సంఘం పత్రిక 'ప్రాగ్' పూర్తిగా బహిష్కరించింది. వ్యాసాన్ని బహిష్కరిస్తూ తనకు వేలకొలది లేఖలు వచ్చాయని, వ్యతిరేకిస్తూ అల్పంగా మాత్రమే లేఖలు వచ్చాయని 'ప్రాగ్' ప్రకటించింది.

యువజన పత్రిక 'మాల్డా ఫ్రాంటా' కూడా సదయితలు వ్యాసాన్ని బహిష్కరించింది. జర్ పార్టీ, ప్రభుత్వం తీసుకొన్న నూతన సంధాను ఈ వ్యాసం వాస్తవంగా దెబ్బతీయగలదని యువజన పత్రిక వ్రాసింది.

వ్యాసకర్త నిజస్వరూపం

ఈ వ్యాస ప్రకటనపై వారం రోజులు తర్జన భర్జనలు జరిగాయి. పెక్కుమంది వ్యాసకర్తల పక్షుద్దేశాన్ని ప్రశంసించారు. ఈ వ్యాసంపై సంతకాలు చేసిన వారంతా వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని గ్రహించలేదని కొందరు అన్నారు.

ఈ వ్యాసాన్ని బాడ్‌విక్ వాక్లిర్ తయారు చేశాడు. ఇంతకు పూర్వం ఈయన్ని పార్టీనుండి తొలగించి, తిరిగి పార్టీలోకి తీసుకోవడం జరిగింది. ఈయన ఇజ్రాయిల్‌కు అనుకూలంగా ఒక ఉద్యమాన్ని నడిపాడు.

అంతేకాకుండ 1967 జూలైలో అరబ్బులు ఇజ్రాయిల్ చేతిలో ఓడిపోవడం అద్భుతమైన సంఘటన అని ప్రకటన చేశాడు.

అభివృద్ధి నిరోధకశక్తుల చేతుల్లో ఈ వ్యాసం ఒక ఆయుధంగా తయారౌతుందని

(మిగతా 5వ పేజీలో)

మార్క్సిస్టు-క్రైస్తవ మేధావులగోష్ఠి

జెకోస్లోవేకియాలో 1967లో జరిగిన చర్చల ప్రాధాన్యం

1967 వసంత ఋతువులో జెకోస్లావేకియాలోని మెరీన్‌బాద్‌లో యూరపియన్ దేశాల, మార్క్సిస్టు, క్రైస్తవ మేధావుల గోష్ఠి ఒకటి జరిగింది. ఆధునిక యూరప్‌లో కాథలిక్ మతం ప్రాతిపై జరిగిన ఆ గోష్ఠి విశేషాలు, న్యూహంగేరియన్ క్వార్టర్లీ వాల్యూం 3, సంచిక 28 లో ప్రచురింపబడ్డాయి. ఆ విషయాలను సమీక్షిస్తూ ప్రముఖ అభ్యుదయ రచయిత శ్రీ సజ్జాద్ జాహిర్ జూలై 21 వ తేదీ న్యూ ఏజ్‌లో వ్రాసిన వ్యాసాన్ని ఈ దిగువ యిస్తున్నాము —(సం.)

స్లోవేకియా దేశంలో ప్రచురితమౌతున్న సాహిత్య పత్రికలోకల్లా హంగరీలో ప్రచురింపబడే న్యూ హంగేరియన్ క్వార్టర్లీ అతిఆకర్షణీయంగా ఉంటుంది. హంగరీ సాంస్కృతిక రంగంలోని వివిధ విభాగాల వివరణతోపాటు మార్క్సిస్టు మేధావులలో తర్కనీయాంశాలౌతున్న అనేక సమస్యలు కూడా ప్రస్తావింపబడుతున్నాయి. అంతేకాదు సంస్కృతి, కళ, తత్వశాస్త్రం సామాజికశాస్త్రంవంటి వాటిపై మార్క్సేతర మేధావులను కలవరపరచే అంశాలు ప్రస్తావన కూడా ఇందులో కనిపిస్తుంది.

1967 వసంతకాలంలో జెకోస్లావేకియాలోని మెరీన్‌బాద్‌లో ఒక గోష్ఠి జరిగింది. అందులో 200 మంది మార్క్సిస్టుమేధావులు, క్రైస్తవ మేధావులు పాల్గొన్నారు. వీరిలో హెచ్చుమంది కళాకారు అధ్యాపకులు. వీరు యూరప్‌లోని అన్ని దేశాలనుండి వచ్చారు.

మానవ సమాజంలో స్వేచ్ఛ, న్యాయం అనే అంశంపై ఈ గోష్ఠి జరిగింది. జెకోస్లావేకియా విజ్ఞానసమితిలోని సాంఘిక శాస్త్రాల విభాగం ఈ గోష్ఠిని నిర్వహించింది.

ఈ క్రింది ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతవేత్తలు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

గోష్ఠిలోపాల్గొన్న ప్రముఖులు

పారిస్‌లో మార్క్సిస్టు అధ్యయన కేంద్రం డైరెక్టరు రోజర్ గరాడీ. (ఫ్రెంచి పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు) ఇటలీ పార్టీ సిద్ధాంత విభాగ డైరెక్టరు లూసియానోగ్రెప్పి, జెక్ ప్రజాస్వామ్య పరిషత్తు తాత్విక విభాగానికిచెందిన ప్రొఫెసర్ రాబర్ట్ కలివోడా తూర్పుజర్మనీలోని లీప్‌జిగ్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర అధ్యాపకుడు వాల్టర్ హోలిట్జర్, ఆస్ట్రియన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులూ ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

గోష్ఠిలో పాల్గొన్న క్రైస్తవ మేధావులలో ఈ క్రిందివారున్నారు.

ఆస్ట్రియాకు చెందిన మతాధిపతి ఎరిక్ కెవెల్నర్. వాటికన్‌లోని నాస్తికవిభాగానికి చెందిన గిలియార్డీ, పశ్చిమజర్మనీ కాథలిక్ మత సీనాకి చెందిన జాన్‌చిమెక్ తదితరులు పాల్గొన్నారు.

ఇలాంటి గోష్ఠుల ఇంతకుముందే రెండు జరిగాయి. ఇది మూడోది. సోషలిస్టు భూభాగంలో జరిగిన మొదటిగోష్ఠి ఇదికావడం విశేషం.

ఈ గోష్ఠి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రారంభంలో కాథలిక్ మతాధిపతి కెల్నర్ ఇలా అన్నాడు.

"ఈగోష్ఠికి ఎంతో అవకాశాలు వచ్చాయి. ప్రపంచ శాంతికి అవసరమైన ఆధ్యాత్మిక పునాదులు చర్చించేందుకు వచ్చాము. మన మూలదృష్టి. ఆరోచనలద్వారా ఏకైకమైన పరుగు మరో మారణ హోమం రాకుండా ఉండే మార్గాలను అన్వేషించవలసి ఉంది."

ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుడు గరాడీ మాట్లాడుతూ, అంతకుముందు కార్లోవీలో జరిగిన యూరపియన్ కమ్యూనిస్టుపార్టీల మహాసభ తీర్మానాన్ని పోప్‌సార్ తన ఆమోదపు కిచ్చిన పిలుపును ప్రస్తావించాడు.

"అన్నిమతాలకు చెందినవారు, క్రైస్తవులందరూ కాథలిక్కులు, ప్రొటెస్టంట్లు ఆమ వ్యత్యాసం లేకుండా తమ మత విశ్వాసం ప్రాతిపదికపైననే. శాంతి, సాంఘిక న్యాయాల స్థాపనకు కృషి చేయాలి" అని పోప్‌సార్ తన వక్తవ్యంలో తెలియజేశాడు.

విశ్వ దోపిడీకు చెందినవారు, తమ నైతిక భౌతిక శక్తులను ఐక్యంచేసి కొన్ని సామాన్య మానవతా విలువల రక్షణకుకృషి చేసేందుకు పై రెండు ప్రకటనలు ఒక ప్రారంభం కావడానికి వీలు కల్పించాయి.

శ్రీ సజ్జాద్ జహీర్

వదికను ఏర్పరిచాయని గారాడీ అన్నాడు.

"మతం మానవులకు వల్లపందు" అని మార్క్సు ఒక సందర్భంలో చెప్పినమాట పై గోష్ఠిలో పలువురు మార్క్సిస్టు మేధావులు ప్రస్తావించారు. ఈ తర్క ప్రత్యేకించి గమనించ తగ్గది.

జెక్ కమ్యూనిస్టు నాయకుడు రాబర్ట్ కలివాడా అన్నారు.

జెక్ కమ్యూనిస్టు నాయకుని ప్రసంగం

"సమాజంలో ఒకదశలో క్రైస్తవమతం ప్రతిపాదించిన సూత్రాలపై ఇది ఒక విశిష్టమైన, వాస్తవమైన వ్యాఖ్య, కాగా ఈమాటను వేదవాక్యంగా భావించి ఆ ఒక్క మాటపై ఆధారపడి క్రైస్తవ మతాన్ని యావత్తూ మార్క్సిస్టు దృష్ట్యా వ్యాఖ్యానించ పూనుకోవటం పొరపాటవుతుంది. మార్క్సిస్టు సిద్ధాంతవేత్త చెప్పిన ఒక వాక్యంపై ఆధారపడి సిద్ధాంతం అంతా నిర్మించబడజాలదు.

ఈ ప్రశ్నలకు జవాబులు కావాలంటే జెడ్ జెడ్ జెడ్ ముఠా ఆరా దొరుకుతుంది. చిత్రాన్ని ముగించడం మాత్రం చాలా ఆద్భుతంగా వుంది. కొరియన్ యుద్ధంలో చేయిపోగొట్టుకున్న కెన్‌హయాటా తన యెకల సానుభూతి చూపుతున్న జాన్ కార్టర్ యెడల ప్రదర్శించే వైముఖ్యం, తుదకు కిటూమి చేతిలో హతమయ్యే దశలో జాన్‌కార్టర్ అడ్డుపడగా అతని హృదయమాతను నవ్యంగా తీసుకోలేక, తన యజమానిని మోసగించలేక, ఆత్మ హత్య చేసుకోవడం కథాంశానికి ఎంతో తక్కువగా అనిపించింది. యుద్ధం మనుష్యుల్లో గావించే వికృతత్వం కూడా యీ సంఘటనల్లో స్పష్టంగా దర్శింపజేయడం.

టి. యస్. ఎక్సర్స్ వారి ద్వారా ఆంధ్రలో యీ చిత్రం విడుదలయింది.

ఎన్. టి. ఆర్-షీలా పాడిన డ్యూయట్

ప్రతిమా పిక్చర్స్ సాంఘిక చిత్రం విశ్వనామంగా మూడింగ్ జరుపుకుంటున్నది. కాస్త నగరంలోని 'తిక్ కాజిల్' భవనంలో 7 రోజులు 4 రాత్రులు జరిగిన షూటింగ్‌లో ఎన్. టి. రామారావు, షీలా, ధూళిపాళ, కాంతమ్మలు, రాజబాబు జ్యోతిలక్ష్మి, మిస్టర్ మ్యాథ్యూ (రామకృష్ణ) నాగేశ్వరావు, మౌంట్‌రోడ్‌లోని బాబూ మూ కంపెనీ ఆరణలో ఒక హత్యా దృశ్యం చిత్రీకరించారు. మళ్ళీ తాజా. జూమా సాంగ్ అనే యిద్దరు సైనీస్ యువకులు, ధూళిపాళ, రాజశ్రీ, సత్యనారాయణ యీ చిత్రీకరణలో నటించారు.

మూడురోజులు, మూడురకాల వెట్టులో ప్రసాద్ స్టూడియోలో షీలా, ఎన్. టి. రామారావులు ఒకపాట చిత్రీకరింపబడింది.

"ఎన్ను చూచింది మొదలు కలలే కలలు, ఎదలో ఆలలే ఆలలు" అనే యీ పాటను డా. సి. నారాయణరెడ్డి వ్రాశారు. ప్లే బాక్ సి. సుశీలతోబాటు ఎన్. టి. ఆర్. గూడా స్వయంగా యీపాటలో కృతి కలపడం ప్రత్యేకాకర్షణ.

విజయాగార్డెన్స్‌లో ఎల్. ఆర్. ఈశ్వరి పాడిన కొనరాజు వ్రాసిన పాట మరొక రికార్డు చేశారు. "మాన్యో నాకాజా మాస్కో వయసుంది. పొగసుంది. వల్లమాలి వయసుంది" అంటూ నెట్టిగాయని "ఎల్లాగ్వర్" నుండి హుషారుగా యీ పాట పాడింది. తొలి వాయిద్యాదివయోగింది యీ రికార్డింగ్ టి. వి. రాజు తరఫీగా నడిపారు.

ఈ పాట రాజబాబు, ఆనందమోహన్‌లపై చిత్రీకరింపబడుతుందన్నారు దర్శకుడు యస్. డి. లాల్. శ్రీ పాడిన పాట మగవారిపై చిత్రీకరణ ఏమిటి అనే ప్రశ్నకు "అదే యీ దృశ్యంలో ఓ తమాషా! రాజబాబుచేత కొంచెం సమ్మల్లో యిదొక టి. ఆనందమోహన్‌ను ఓ ఆట పట్టిస్తాడు యీ పాటలో రాజబాబు" అన్నారు దర్శకులు లాల్. చక చకా సాగిపోతున్న యీచిత్రం ఆగస్టు నెలాఖరుకు పూర్తి కావచ్చునని అంటన.

టి. వి. రాజు సంగీత దర్శకుడు. కోట శంకర్, ప్రసాద్ రాయ, నృత్యాలు చిన్నీ. నంబర్, గోవిందస్వామి కూర్పు. నిర్వహిస్తున్న యీ చిత్రానికి నిర్మాత. దర్శకుడు యస్. డి. లాల్. కో-ప్రొడ్యూసర్. కోటేశ్వరరావు. ఈ చిత్రాన్ని ఆంధ్రలో జ్యోతి, సీడెడ్‌లో నవరాత్, నైజాం దివ్య దత్తా వారు విడుదల చేయగలరు.

"పోస్టుమేన్ రాజు"

వెంకట్రాది, సుందరం దేశ రక్షణకై వెళ్ళిన సిపాయిలు. అనుకోకుండా వారు ఆత్మమిత్రులౌతారు. భీషణ పోరాటంలో వెంకట్రాది కత్తి పోగొట్టుకుంటాడు. అయోధ్యమైన స్నేహానికి చిహ్నంగా సుందరం తన మరణం సమీపంలో ఉందని తెలుసుకుని, తన కళ్ళను మిత్రునికిచ్చి త్యాగంచేసి, అతని ఆలిని ఆశ్రయంగా తను విడిచిపెట్టి వచ్చిన కన్నతల్లిదండ్రులైన గౌరి, రాజులను కాపాడవలసిందిగా వెంకట్రాదిని కోరి మరణిస్తాడు సుందరం. ఈ మంత్ర స్నేహపుల తీపుల కథయే శ్రీ సీతారామా ప్రొడక్షన్స్‌వారి "పోస్టుమేన్ రాజు" అతిత్వరలో ఆంధ్రా అంతటా విడుదల కాబోతున్నది.

"వింతకాపురం" చిత్రంలో కృష్ణ, కాంచన

"భాగ్యచక్రం" చిత్రంలో రామారావు, సరోజాదేవి

నవజ్యోతి పిక్చర్సు "నడమంత్రపు సిరి"

ప్రేమకు వయసు లేకపోతాడు. అలాగే హృదయ అనూ కూడా లేదు దానికి. లేకపోతే నడివయస్సులోనున్న ఆ ప్రేమికుడి కామినిమీద ఆ ప్రేమికుడి. అతనికి చేతికి అందివచ్చిన కొడుకూ కాలేజీలో చదువుకుంటున్న కూతురూ వున్నారు. కోడలు కాపరానికొచ్చి నాలుగేళ్ళయింది. మనుమడు కూడావున్నాడు. వీళ్ళందరికీ తాతయ్య మీద ఎనలేని మమకారానురాగాలున్నాయి. మనవడు మరీ మారిమి అయిపోయాడు. అతనికి వీళ్ళమీద ఎంతో మక్కువవుంది. మరి అలాంటివాడు ఉన్నట్టుండి ఒకనాడు - హైద్రాబాద్ వ్యాపారకీర్త్యా వెళుతున్నానని చెప్పి వెళ్ళి వయసు మళ్ళిన పనిలాని కామినీతో కలసి తిరగటం మొదలెడుతాడు. వ్యాపారం మాట దేవుడెరుగు - ఆపని కామినిని పిలిచి ఉండలేనంతటి స్థితికి వచ్చేశాడు.

తండ్రి ఏమైనాడో తేలిక కొడుకు సూర్యం తల్లడిల్లి పోతున్నాడు. కూతురు రాధ కలవరపడుతోంది. కోడలు దిగులు పడుతోంది. మనవడు 'తాతలేం'దే అన్నం తిన్నట్టు నంటున్నాడు. తాతను చూసి తీరాలంటూ బెంగపడి మంచం ఎక్కాడు. కామిని మైకములోవున్న తాతయ్య వీళ్ళ ఆతీతికి మరచిపోయాడు. తాతయ్యే రాకపోతే కుర్రాడు బ్రతికే స్థితిలో లేడు. ఎలా దీనికి పరిష్కారం? తక్కువ కథా సంవిధానంతో తయారవుతున్న నవజ్యోతి పిక్చర్స్‌వారి "నడమంత్రపు సిరి" నిర్మాణం పూర్తి అయింది.

విజయనిర్మల, హరనాథ్, నాగభూషణం, సూర్యకాంతం, విజయలలిత, సత్యనారాయణ, అమరాదేవి, రాజశ్రీ, రాజబాబు, రాజశ్రీ, ఉదయ చంద్రిక, మాస్టర్ మున్నగువారు నటించిన యీ చిత్రానికి జూనియర్ సమ్మందాల సంగీతం రాశారు, పాటలు: దాశరథి, కొనరాజు, సి. నారాయణరెడ్డి అందించగా, సంగీతం: టి. చలపతిరావు కెమెరా: పి. యస్. ఆర్. స్వామి, కూర్పు: కె కృష్ణమూర్తి, కళ: వెంకట్రావు. దర్శకుడు: జాతి వేణు రామారావు. నిర్మాతలు: సాంబశివరావు, చందనం.

ఆంధ్రలో యీ చిత్రం రాయల్ ఫిలిమ్స్ ద్వారా, రాయలసీమలో జయలక్ష్మీ పిక్చర్స్ ద్వారాను, తెలంగాణాలో ఉషా ఫిలిమ్స్ ద్వారాను విడుదల అవుతుంది.

* విశ్వనాథ సత్యనారాయణ "వెలియలి కట్ట" నవల ఆధారంగా శ్రీ గౌ. శంకర్ ప్రొడక్షన్స్ వారు "మురళి మోహన్ - వడుచు పిల్లాం" చిత్రం నిర్మించ నున్నట్టు, యస్. టి. రామారావు. రేంగి కృష్ణమూర్తి ప్రధాన పాత్రధారులు. స్వరకల్పన: మందపాల. దర్శకత్వం: ఎల్. వి. వత.

* "చిక్కుడు - దొరకడు" అన్న చిత్రాన్ని అభిరుచి చానంతి శ్రీ కల్పనాలయ బేనర్ క్రింద "విజాకుండన్-కొడాకుండన్"గా తమిళంలోకి డబ్ చేసింది. ఈ చిత్రం జూలై 19 న విడుదలై తమిళ ప్రేక్షకుల్ని అమితంగా ఆకర్షిస్తున్నట్లు వార్త.

'నిన్నే పెండ్లాడుతా'

ఆగస్టు 24 విడుదల

శ్రీ విజయ కంబైన్స్ హర్యనర ప్రసార సాంఘిక చిత్రం ఆగస్టు 24 న విడుదలవుతూ ప్రేక్షకుల నవ్వులరంట వందింపబడుతోంది. ఈ చిత్రం చివరి షెడ్యూల్ ఈ నెలాఖరు వరకూ జరుగుతుంది. ఇందులో క్లబ్ సిట్‌లో నాయకా నాయికలపై రెండుపాటలు చిత్రీకరింపబడుతాయి. దీనితో ఈ చిత్రం యావత్తూ పూర్తయినట్లే. ఆగస్టు మొదటి వారంలో రీ రికార్డింగ్ జరగబోతోంది.

చిత్రలాపార్య వ్యంగకథ ఆధారంగా నిర్మితమైన ఇందులో ప్రేక్షకుల మనసులను అయ్యాంతమూలా ఆకర్షించే అనేక అంశాలున్నాయంటున్నారు యస్. టి. ఆర్. భారతి శృంగార దృశ్యాలను రసహృదయాలను సమ్మోహంగా జేసే విధంగా చిత్రీకరించారు. తొలిచిత్రంలోనే అఖండ విజయాన్నందిన వి. వి. శ్రీనివాస్, యస్. టి. రామారావు, కాకరాల, రమణారెడ్డి, బాలకృష్ణ, గణేష్, రావికొండలరావు. వల్లమాలి విశ్వనాథం, భారతి, విజయలలిత, సూర్యకాంతం, రామాదేవి, నవ్వాంతలి ముఖ్య పాత్రధారులు. వంగవాణల్లో వెరైటీ తీసుకువచ్చినది జి. కె మూర్తి. ఏ. నా. రె పాటలకు నవయుగ రచనలతో జీవం పోసిగింది. విజయా కృష్ణ మూర్తి. నాగరాజన్ కళాధర్మకత్వం. వెబుసాయా గ్రహణం నిర్వహించారు. నిర్మాత, దర్శకుడు: వి. వి. శ్రీనివాస్.

శ్రీమతి కృష్ణవేణి

కీలుగుర్రం నిర్మాణ సంస్థ పూర్తయ్యేలోగా ఒక చిన్న తమాషా చిత్రాన్ని తెలుగు నాట విడుదల చేయదలంచి శ్రీమతి కృష్ణవేణి నగేష్ గర్రిణీ శ్రీనా. జయలలిత తుపాకి పిల్లగా కోక

విదేశీ వాణిజ్యంలో లోటు తగ్గుముఖం

న్యూఢిల్లీ జూలై 27

భారతదేశ విదేశీ వాణిజ్యంలో లోటు ఈ ఏడాది నిరుటికంటే రు 146 కోట్లు తగ్గింది. 1966-67 లో భారతదేశ విదేశీ వాణిజ్య లోటు రు 922 కోట్లువుంటే ఈ యేడాది రు 776 కోట్లకు తగ్గింది.

నిరుడు 50 దేశాలతో వాణిజ్యం విషయంలో భారతదేశానికి లోటు వుంది.

యంత్రాలు, ఆహార పదార్థాలు, ముడి సరుకులు పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవలసి వున్న దృష్ట్యా ఈ యేడాది కూడా విదేశీ వాణిజ్యంలో మనకు లోటు తప్పదు.

సైగాన్ పత్రికా కార్యాలయంలో పేలుడు

సైగాన్, జూలై 26

సైగాన్‌లోని దైనందిన పత్రిక "ఎచమ" (ఆసియా) కార్యాలయంలోని ముద్రణ యంత్రంవున్న భాగంపైన వియత్నాంగ్ రాకెట్ ప్రేలడంతో గత 6 వారాలుగా సైగాన్ ప్రాంతములో అలుముకున్న విశ్వద్రోహ వెరిరిపోయింది.

సైగాన్‌మధ్యా భీకరపోరాటాన్ని పు ప్రారంభించిదదంగా భాగంగానే ఈ స్మిత ప్రేలుడుగా సైనికవర్గాలు భావిస్తున్నాయి. వియత్నాంగ్ దళాలు సార్వత్రిక దాడికి సిద్ధమౌతున్నట్లు దాదాపుగా దాడికి ఇది దారితీయవచ్చునంటున్నాడు.

ఈ ప్రేలుడుతో భవనం అధికభాగం కూలిపోయింది. పత్రిక సంపాదకవర్గ కార్యాలయాలు మాత్రం దెబ్బతినలేదు. గత మూడు మాసాల్లో పత్రికలపై దాడిజరగడం ఇది రెండవసారి.

వియత్నాంగ్ దళాల విమాన విధ్వంసక శతఘ్నులు నిన్న ఒక అమెరికా విమానాన్ని కూల్చివేశాయి. దక్షిణ వియత్నాంపై కూల్చివేయబడిన విమానాలు, హెలికాప్టర్ల సంఖ్య 4,167 కు పెరిగింది.

అమెరికా ప్రెస్‌లో అగ్నిప్రమాదం

మధ్య సైగాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రెస్, యుద్ధతంత్ర కార్యాలయాల్లో అగ్నిజ్వాలలు సంభవించుటతో నిప్పంది అంతా బయటకు పరుగెత్తారు.

ఈ ప్రాంతంలో నేటి ఉదయం 50 అమెరికా సైనిక జీపులను వుంచారు.

కీలక యంత్ర విభాగం నుండి ప్రమాద వార్త మంటల అరుదైనవని అమెరికన్ అధికారులు చెబుతున్నారు.

దక్షిణ వియత్నాం అగ్నిమాపకదళాలు వేలాది గ్యాలన్ల నీటిని జల్లాయి. కార్యాలయంలో పని మొత్తంగా ఆగిపోయింది.

సైనిక సమాచార వేదికలకు నిత్యం 100 మందికిపైగా వత్రికా విలేకరులు ఈ భవనానికి వస్తుంటారు.

క్షమాపణ చెబితేనే ప్యాబిలో నావికుల విడుదల

ఉ. కొరియా స్పష్టీకరణ

మాస్కో, జూలై 27

చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకొని, ఇకముందు ఇటువంటి పనులకు పాల్పడ బోమని అమెరికా ప్రభుత్వం హామీ యివ్వనిదే, గూఢచారి నౌక "ప్యూబ్లో"లో నావికులను విడుదలచేసే ప్రసక్తిలేదని మాస్కోలోని ఉత్తరకొరియా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

అమెరికా ప్రభుత్వమే క్షమాపణ చెప్పకోకపోతే, దేనికి నేరానికి తగిన శిక్షలన్ని ప్యూబ్లో నావికులకు అనుభవించి తీరవలసిందని రాయబార కార్యాలయం సైనిక ప్రతినిధి హెచ్చరించాడు.

ఉపాధ్యక్ష పదవికి ఎడ్వర్డ్ కెనెడీ

విముఖత

బోస్టో (మస్సాచుసెట్స్) జూలై 27

అమెరికా ఉపాధ్యక్ష పదవికి తాను పోటీ చేయదలచలేదని, సెనెటర్ ఎడ్వర్డ్ యమ్ కెనెడీ నేడిక్కడ స్పష్టం చేశాడు.

తన ఈ నిర్ణయంలో రహస్యమేదీ లేదని, ఇదే తుది నిర్ణయమని కెనెడీ చెప్పాడు.

సవాలుబరిలో జరిగే ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఉపాధ్యక్ష పదవికి కెనెడీ పోటీ చేయవచ్చునని ఇంతవరకు వదంతులు వున్నాయి.

కెనెడీ నేడు విడుదల చేసిన ప్రకటనలో యిలా అన్నాడు :

"ఉపాధ్యక్షపదవికి నన్ను నిలపాలని చాలా మంది డెమొక్రటిక్ పార్టీ ప్రముఖులు ఇటీవల సూచనలు చేస్తున్నారు. అందుకు కృతజ్ఞుడ్నే కాని నాకు అలా పోటీ చేయటం ఈ సంవత్సరం సాధ్యంకాదు"

నా యీ నిర్ణయానికి వ్యక్తిగత కారణాలే ప్రధాన కారణం."

విజయవాడలో శ్రీ త్యాగరాజ సంగీత సమితి ఆధ్వర్యాన ఆదివారంనాడు శ్రీమతి ఇందిరచే కూచిపూడి నృత్యం ప్రదర్శించబడింది.

విద్యార్థులు మతి దున్నుకోవాలి

పంచాయతీరాజ్ కమిషనర్ ఉచితసలహా

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూలై 27

వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలని ఎదురు చెస్తులు చూడక మతి దున్నుకోవలసిందిగా రెవిన్యూశాఖ నిర్గత సభ్యుడు, పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీ బి. జె. నాయుడు నిన్న దాన్లో విద్యార్థులకు అయాచిత సలహానొసంగినట్లు.

నిన్న సాయంత్రం దాన్లో వ్యవసాయ కళాశాల విద్యార్థుల వద్దనే మాట్లాడుతూ ఆయన పై సలహానిచ్చారు.

10,15 మంది విద్యార్థులు ఒక బృందంగా ఏర్పడి కొంత మూలధన కొరకు తీసుకొనాలని ఆయన సూచించాడు.

మన వ్యవసాయ కళాశాలల స్థాయి ఏ యితర కళాశాలల స్థాయికన్నా తక్కువేమీ కాదని విద్యార్థులు గ్రహించి సంతృప్తి చెందక వ్యవసాయంలో ప్రత్యక్ష అనుభవాన్ని సాధించాలనికోరారు.

జిల్లాకలెక్టరు శ్రీ యం. వెంకటరత్నం మాట్లాడుతూ నాగార్జునసాగర్ వద్ద 600 ఎకరాల ప్లాట్లు రెండు వున్నవని. వాటిని ప్రయోగాలకొరకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పాడు. విద్యార్థులు వ్యవసాయం చేయడానికి సంసిద్ధులైతే ఒక ప్లాటును విద్యార్థులకివ్వడానికి ప్రయత్నిస్తామని చెప్పాడు.

ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వాగతం చెబుతూ శ్రీ నాయుడు వ్యవసాయాధికారి డైరెక్టరుగా వున్న కాలంలో ఈ కళాశాల బహుముఖ అభివృద్ధిని సాధించిందన్నారు. ఇండియన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోను, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోను ఈ కళాశాల పట్టభద్రులు సాధించటంలో గరిష్ఠం అన్నారు.

శ్రీ నాయుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము పంచాయతీ వ్యవస్థలో ఎలా పనిచేస్తున్నదీ పరిశీలించడానికి చర్చించి, ఎవరైనా ఏవైనా చెబితే వినడమేగాని సమాధానం చెప్పలేకున్నారు.

అంతకు ముందు ఆయన పొన్నూరు పంచాయతీ సమితిని సందర్శించారు.

ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ సమావేశంవాయిదా

న్యూయార్క్, జూలై 2

ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ 23 వ సమావేశం సెప్టెంబరు 17కు బదులు ఏప్రిల్ 247 రుసా ప్రారంభం అవుతుంది అక్టోబరు 2 వ తేదీ సాధారణపద్ధతి మొదలవుతుంది.

సభ్యదేశాలతో తప్పించిన అనంతరం ఐ. రా. స కార్యనిర్వాహక వర్గం ఈ వాయిదా నిర్ణయం చేసింది.

చైనా అంతర్యుద్ధ తీవ్రత

తైపే, జూలై 26

దక్షిణ చైనా రాష్ట్ర మయిన కన్టాంగ్ బుంగోలో అంతర్గత పోరాటానికి సూచనలు - ప్రతికూల వర్గాలు సమాయత్త మవుతున్నాయి.

ఈ ప్రయత్నాల్లో భాగంగా అనేకమంది గిడ్డంగుల్ని, మాలో వ్యతిరేక వర్గాలు స్వాధీనం చేసుకున్నాయి కొన్ని సాయుధ కళలూడా కూడా వీరి వశమయినాయి

హాంఘో ఇటీవల ఒక సైనిక స్థావరం మీద మావో వ్యతిరేకవర్గ కార్మికులు, సైనికులు దాడిచేసి దానివశపరచుకున్నారని షాంఘై పట్టణ కమిటీ ప్రకటించింది.

రహస్యంగా రేడియో కేంద్రాలు సైతం నెలకొల్పి, మావోవ్యతిరేక ప్రచారాలు కొన్ని జరుగుతున్నట్లు షాంఘైరేడియో ప్రకటించింది.

కాంటన్ దగ్గరలోవున్న ఒకనగర బంగారు గిడ్డంగిముందు కొందరు దాడిచేసి 600 రైఫిళ్ళు ఎట్టుకు పోయారు.

అనేక చిన్న తుపాకులు మావో వ్యతిరేకుల చేతికి చిక్కాయి.

ఉత్తర వియత్నాంపై ఐదు అమెరికా విమానాల కూల్చివేత

సింగపూర్, జూలై 26

ఈ నెల 22 నుండి 25 వరకు ఉత్తర వియత్నాంపై ఐదు అమెరికా విమానాలను కూల్చివేసినట్లు నేడు హనోయ్ రేడియో ప్రసారం చేసింది.

పాక్ సర్వసైన్యాధిపతికి భారత్ ఆహ్వానం

న్యూఢిల్లీ జూలై 26

పాకిస్తాన్ సర్వసైన్యాధిపతి జనరల్ యహియాఖాన్‌ను మన దేశం సందర్శించవలసిందిగా ఆహ్వానించడం జరగవచ్చు.

భారత సర్వసైన్యాధిపతి ఒకటి రెండు రోజుల్లో మనకు ఈ ఆహ్వానం పంపనున్నట్లు కేంద్రవర్గాల్లో తెలియవస్తున్నది.

జనరల్ కుమార మంగళం 1967 అక్టోబరులో పాకిస్తాన్ సందర్శించారు. పాక్ సర్వసైన్యాధిపతి ఆక్రమణ సంవత్సరం మన దేశానికి వచ్చాడు.

1965 లో భారత - పాక్ సంఘర్షణ ముగిసిన అనంతరం రెండు దేశాల సర్వసైన్యాధిపతులు పరస్పరం ఒక దేశాన్ని మరొకటి సందర్శించడమూ, అప్పటికప్పుడు ఉత్పన్నమవుతుందే సమస్యలగురించి చర్చించుకుంటూ వుండాలని అంగీకారం కుదిరింది.

గత సంవత్సరం మన రెండు దేశాల సర్వసైన్యాధిపతులు తమ కార్యాలయాల మధ్య పరస్పరం పెరిపోవ్ సందర్శించారు ఏర్పాటు చేసుకోవాలని అంగీకరించారు.

పనిలేకుండానే లక్షరూపాయల కైంకర్యం

ముగ్గురు ఇంజనీర్ల సస్పెన్షన్

భద్రాచలం, జూలై 26

పనులేమీ చేయకుండానే ప్రభుత్వం నుండి ఒక లక్ష 7 వేల రూపాయల మొత్తం పనులు చేసుకున్న. భద్రాచలం ఎత్తిపోతల పథకానికి చెందిన ఒకఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ను, ఒక అసిస్టెంట్ ఇంజనీర్ను, మరో సూపరింటెండెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం గత మంగళవారం రాత్రి సస్పెండు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ఈ ముగ్గురూ రోడ్లు, నిర్మాణం నిర్మాణ విభాగానికి చెందినవారు.

కనకవర్తి పట్టణంలో గోదావరి 11 వ వత్సరాల వయస్సుగల ఇద్దరుపిల్లలు మృత్యువాతపడ్డారు.

బీహార్ ఎన్.జి.వోలు పనులకు రాక

రెండు వారాల సమ్మె సమాప్తి

పాట్నా, జూలై 26

ఈనెల 11 వ తేదీనుండి సమ్మెచేస్తున్న బీహార్ యస్. జి. వోలు యీరోజు రాష్ట్ర మంతటా తమ తమ కార్యాలయాల్లో తిరిగి పనులకు వచ్చారు.

తేదీ పదుకుంతో సరిగ సూచనగా కనుపరుచుటం కోసం, రిజిస్టరుపెండ్లకు విరసరగానూ జరిగిన యీసమ్మెలో సుమారు 2 లక్షల 36 వేల మంది ఎన్. జి. ఓలు పాల్గొన్నట్లు అందరు.

ఈ సమ్మెకు నాయకత్వం వహించిన బిహార్ కార్యాచరణ సమితి నిన్న సాయంత్రం సమ్మె విరమణకు నిర్ణయం చేసింది.

హిమాచల్ ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి

రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, జూలై 26

హిమాచల్ ప్రదేశ్‌కు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలనే అనధికార బిల్లుపై నేడు రాజ్యసభలో చర్చజరిగింది.

ఈశాన్యాన్ని సభ్యులంతా బలపరిచారు. శీఘ్రమాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. యస్. వన్ మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్‌కు రాష్ట్రప్రతిపత్తికల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించే తరవాతనే ఎన్నికలు జరుపాలని అన్నారు.

హిమాచల్ ప్రదేశ్ విస్తీర్ణం పంజాబు, నాగాలాండ్, కేరళ, హర్యానాకన్న ఎక్కువగావుంది. అందువల్ల దీనికి రాష్ట్రప్రతిపత్తి కల్పించినంత మాత్రాన కేంద్రంపై అధికంగా ఆర్థికభారం పడదు అని శ్రీ వర్మ అన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పిస్తామని నెహ్రూ, ఎ. పి. జె. ఇచ్చిన హామీని అమలు పెట్టనందుకు శ్రీ లోక్‌నాథ్ మిశ్రా (స్వ) ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కేంద్రపాలిత ప్రాంతాలు కాంగ్రెస్ వారి శాశ్వత కాలనీలుగా వున్నాయని ఆయన విమర్శించారు.

ఈ తీర్మానం కల్పించినంత సంతోషం మరే తీర్మానం ఇంతకుముందు కల్పించలేదని శ్రీ పార్థసారథి (కాం) అన్నారు. ఉమ్మడిగా కూడా హిమాచల్ ప్రదేశ్‌లో కలపాలని ఆయన సూచించాడు.

హిమాచల్ ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని హిమాచల్ ప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రం ఆమోదించాలని శ్రీయుతులు దాదా కృష్ణగుప్తా (యస్.యస్.పి.) జి. హెచ్. పి. పెమెన్ (కాం) నిరంజనవర్మా (జనసంఘ్) తదితరులు గట్టిగా వాదించారు.

శాంతివాదిపై సైగాన్ ప్రభుత్వ పాశవిక చర్య

ఐదేండ్లు కఠిన జైలు శిక్ష

సైగాన్, జూలై 26

సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వం మధ్య వియత్నాంగ్ జాతీయ విమోచన సంఘటన మధ్య సంప్రదింపులు జరగాలని ప్రచారం చేసినందుకు శాంతివాది ట్రుయాన్ దీన్‌జూకు కీలుబొమ్మ ప్రభుత్వం 5 సంవత్సరాల కఠిన జైలుశిక్ష విధించింది.

దక్షిణ వియత్నాం అధ్యక్ష ఎన్నికలలో ఈయన పోటీచేశారు.

దక్షిణ వియత్నాం, ప్రజా సామ్యవాదవాదాల కమ్యూనిస్టు వ్యతిరేక పోరాటానికి యీయన దర్శకుడు హోచిమిన్‌కు మద్దతుగా పనిచేస్తున్నాడని నిర్బంధం విధించింది.

జెకె నాయకత్వంలో పూర్తి ఐక్యత

పార్టీ ప్రతినిధి ఉద్ఘాటన

ప్రాగ్, జూలై 26

సోవియట్ నాయకులతో జరిపే సంప్రదింపుల విషయంలో మా పార్టీ అధ్యక్షవర్గంలో పూర్తి ఏకాభిప్రాయం వుంది అని చెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ పత్రికలవారితో చెప్పారు. మా నాయకత్వ కమిటీలో భేదాభిప్రాయాలున్నవన్నారు. చివరకు ఎన్నికలందు అంటూ ఒక విదేశ వార్తాసంస్థ చేస్తున్న ప్రచారం కేవలం కల్పితం విరాధారమైన ఆ కథనాన్ని ఖండించవలసిన అవసరం కూడా లేదు అని ఆయన అన్నాడు.

సరిహద్దుల భద్రత

ఎల్బరుస్ మౌంటెన్ వద్ద మా దేశ సరిహద్దుల అనుకోకుండా దాటుతున్నవని సోవియట్ వారూ, మరికొందరు తూర్పు యూరపు దేశాల వారూ చేస్తున్న ప్రచారం కేవలం విరాధారం అని చెకోస్లోవేకియా సైనిక బలగాల అధిపతి మేజర్ జనరల్ కారెల్ పెట్రెక్ నిన్న తమ దేశం వార్సా మైత్రి ఒప్పందానికి ఒకటవ ముందు సాక్ష్యమిస్తాడు.

పంజాబ్ ప్రభుత్వ డాక్టర్ల సామూహిక శెలవు

చండీగఢ్, జూలై 26

సంకాద్ రాష్ట్రమంతటా, నిరవధిక ప్రదర్శన; ఆసుపత్రులలో పనిచేసే అన్ని వందలమంది డాక్టర్లు నేడు సామూహిక శెలవుపెట్టి పనుల్లోకి వెళ్ళలేదు.

వారు రేపుకూడా అసుపత్రులలో పనిచేయకూడదని నిర్ణయించుకున్నారు.

రాష్ట్ర సివిల్ మెడికల్ సర్వీసుకు చెందిన వీరు తమ కోర్కెల సాధనకోసం కొద్దిమందిగా ఆందోళన చేస్తున్నారు.

ఈ ఆందోళనలో భాగంగా వీరు మూడు నెలల క్రితం తేదీనుండి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయడం మానివేశారు.

అనంతపురంలో శ్రీ మూర్తి పర్యటన

హైదరాబాద్, జూలై 26

వచ్చే ఆగస్టు 11 వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీ మూర్తి దేశాయి అనంతపురం జిల్లాలో పర్యటనానికి గురి అయిన ప్రాంతాలలో పర్యటిస్తారు.

ఆగస్టు 10 వ తేదీన శ్రీ మూర్తి హైదరాబాదు వస్తారు. మధ్యనజీలోజరుగుతూంది. కల్యాణమస్తు పథకం, ముగించుకొని అనంతపురం చేరుకుంటారు. అక్కడ రామాంజనేయ ప్రాంత జిల్లాలకెళ్తారు. కొనసాగుతూ, జిల్లాపరిషత్ అధ్యక్షుల సమితి అధ్యక్షుల సదస్సులో ప్రసంగిస్తారు.

13 ఏళ్ళు వనవాసం చేసిన బాలుడు

కొలంబోలో మానసిక వైద్య నిపుణుల పర్యవేక్షణ

కొలంబో, జూలై 26

పదమూడు సంవత్సరాలపాటు అడవుల్లోనే తిరుగుతూ ఆకూ, అలమూ, చిన్న గుబురు తింటూ జీవించిన ఒక బాలుణ్ణి ఇటీవల సింహళంలో కనుగొన్నారు.

అతడిని కొలంబోలోని ఒక దాదాపు ఆసుపత్రిలో చేర్చి మానసిక వైద్యనిపుణుల పరిశీలిస్తున్నారు.

ఆ పిల్లవాడికి పూర్వపు విషయాలేమీ గుర్తులేవని వారు నిర్ధారణకువచ్చారు. తన దాదాపేమి వ్యక్తంచేయలేకపోతున్నాడు.

అతణ్ణి ఏమి అడిగినా 'లేదు' అనే ఒకే ఒక సమాధానం మిస్తాడు.

సాదిక్ అలీతో బీహార్ పి. సి. సి. అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, జూలై 26

నూతనంగా ఎన్నికైన బీహార్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శ్రీ ఎ. సి. కర్మ, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీని నేడిక్కడ కలుసుకుని పలకరణలు జరిపారు.

అధ్యక్షుని ఎన్నిక చెల్లనిదనీ దేనికి దావాపై శ్రీ కర్మ తన అభ్యంతరాన్ని వెలిబుచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నిక తప్పకుండదనే ఉద్దేశ్యం ఎ. ఐ. సి. సి. కి లేదనే నమ్మకంతో ఆయన తిరిగి వెళ్ళారు.

మంత్రుల సంఖ్యకు పరిమితి

శ్రీ మధులిమాయే సూచనకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 26

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను మంత్రులసంఖ్య, సభ్యులసంఖ్యలో పన్నెండింట ఒకవంతు వుండాలని, అందు నిమిత్తం రాజ్యాంగాన్ని సవరించాలని ఎస్.ఎస్.పి.సభ్యుడు శ్రీ మధులిమాయే తెచ్చిన బిల్లును న్యాయశాఖ మంత్రి శ్రీ గోవింద మీనన్ ఇచ్చిన హామీల దృష్ట్యా నేడు ఉపసంహరించుకున్నారు

రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ మంత్రుల సంఖ్యను పరిమితం చేసేందుకు ప్రభుత్వం బిల్లును ప్రతిపాదించగలదని శ్రీ మీనన్ అన్నారు.

రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ, పార్టీ ఫిరాయింపులను నిరోధించేందుకు మంత్రుల సంఖ్య పరిమితంగా వుండాలనే సూత్రాన్ని శ్రీ గోవిందమీనన్ ఆమోదించారు.

శ్రీ మధులిమాయే తెచ్చిన బిల్లును అన్ని పార్టీలవారు బలపరిచారు. సంఘంలో తగ్గుదల, ఉద్రిక్తత వున్నంతవరకు పార్టీ ఫిరాయింపులను నివారించడం సాధ్యపడదని శ్రీ ఆర్. డి. భండారి (కాం) అన్నారు.

ఇటీవల అన్ని పార్టీలు సమావేశమై పార్టీ ఫిరాయింపులను నిరోధించేందుకు చేసిన సూచనలు, ప్రి ఇన్, జూన్, బాగోలో గూడా 1935 చట్టం వల్ల రాష్ట్ర మంత్రుల సంఖ్యను పరిమితం చేసిన దృష్టాంతాలను ఉటంకిస్తూ మంత్రుల సంఖ్య పరిమితంగా వుండాలని పాదయాత్ర శ్రీ మీనన్ ఒప్పుకున్నారు.

ఆర్. టి. సి. టైర్ రీపేడింగ్ షాపులో బైఠాయింపు సమ్మె

విజయవాడ జూలై 27

రీపింగ్ బాండ్ శ్రీ మూర్తి పై తాను చేయవలసిన నేరారోపణపై ఆర్.టి.సి టైర్ రీపేడింగ్ షాపులో పనిచేస్తున్న శ్రీ కె. వి. యస్. అప్పారావు అనే కార్మికుణ్ణి అధికారులు అక్రమంగా సస్పెండ్ చేశారు. అందుకు నిరసనగా కార్మికులందరూ 24 వ తేదీ రాత్రి 11.30 గంటల నుండి 25 తేదీ రాత్రి వరకు బైఠాయింపు సమ్మె జరిపారు.

గత రెండు మూడు మాసములుగా టైర్ షాపు అధికారులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానం మూలంగా అదివ్రత్తి పరిస్థితి ఏర్పడియున్నది. అది మరువకుండా గత బుధవారం రాత్రి 11.30 గంటల సమయములో రీపింగ్ బాండ్ శ్రీ మూర్తిను టైర్ షాపు ఆవరణ ఇయిదవ నెంబరు గుమ్మతెరిచిన వ్యక్తులు గాయపరచగా, ఆ సమయంలో పోలీసు కార్మికులకు బాధలు ఇచ్చుటకొరకు శ్రీ కె. వి. యస్. అప్పారావు, అనంతపురంలో అప్పగించి రంగం యిరికించి, హైదరాబాదులోనున్న ఆసుపత్రికి తరలించారు. ఆ విషయాన్ని తెలుసుకున్న కార్మికులు ఇచ్చిన అతనిపనుండే చూచి టైర్ షాపు ఉద్యోగులు సమ్మెలు చేస్తున్నారు.

దీనిపై కార్మికులంతా తీవ్ర సంతాపం గుండి శ్రీ మూర్తి వ్యక్తిగత తగాదాలు మూలంగా అతని విధాన సమాధానం చెబుతూ వారు కక్ష సాధింపుకు లోనగుచు రెండు మూడు సార్లు అతనిపై దాడి జరిపినట్లు తెలియవస్తున్నది.

ఈ నెల 26 వ తేదీ సాయంత్రం యూనియన్ నాయకులు కార్మికులను సమావేశపరిచారు. కార్యవర్గం సమస్యా పరిష్కారాన్ని ప్రయత్నిస్తుందని హామీ యిచ్చారు. రాత్రి పదిన్నర తరువాత సస్పెండ్ అయిన గోపాలరావు డివిజనల్ కంట్రోలర్‌తో సంప్రదించుట జరిగింది. తరువాత 26 వ తేదీ ఈ సంవత్సరం ఏప్రిలు నాడు ఆర్. టి. సి. టీవీ ఇంజనీయరుగారికి కర్మలు జరిగినాయి. యూనియన్ నాయకుల హామీపై కార్మికులు 25 రాత్రి 11.30 గంటల నుండి పనులకు తిరిగి హాజరైనారు.

ప్రభుత్వం విద్యార్థులను పెంచాలి

మేయర్లసమావేశం డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 27

ప్రాథమిక విద్యను అయిదు వత్సరాలలో కనీసం 50 శాతాన్ని ప్రభుత్వం గ్రామాలు పట్టణాలలో ఇవ్వాలన్న ఏకాభిప్రాయం ఇక్కడ జరుగుతున్న మేయర్ల కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో నిన్న వ్యక్తమైంది.

రెండురోజులపాటు ఇక్కడ జరిగిన సమావేశం నేటితో ముగిసింది.

అటువంటి పాఠశాలలను విద్యార్థుల్ని ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న గ్రాంటులో సమంగా పెంచడానికి విద్యను ఇవ్వాలన్న అభిప్రాయాన్ని అధికారిక పేపర్లు కౌన్సిల్ కార్యవర్గసమితి సమావేశంవ్యక్తం చేసింది.

మహారాష్ట్ర ప్రభుత్వం విద్యా సెస్సు క్రింద రు. 110 లక్షలు వసూలుచేసి ఆ మొత్తంలోంచి బొంబాయి కార్పొరేషన్‌కు కేవలం 9 లక్షలే ఇచ్చింది. బొంబాయి మేయర్ డాక్టర్ ఆర్. బులక్ చెప్పారు బొంబాయి కార్పొరేషన్‌కు ప్రాథమిక విద్యకు రు. 830 లక్షలు అవసరమవుతున్నవి. అందులో 10 శాతం మాత్రమే గ్రాంటుగా ఇస్తున్నట్లన్నారు.

ప్రాథమికవిద్య జాతీయసంక్షేమ కార్యక్రమం అని, కాబట్టి పిల్లలందరికీ ప్రాథమికవిద్య కలిగించేందుకు కార్పొరేషన్లు అవసరాన్ని అర్థంచేసుకుని ప్రభుత్వం సహకరించాలన్నారు. బొంబాయిలో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న పిల్లల సంఖ్య 5 లక్షలు.

ముంబాయి కార్పొరేషన్ నడుపుతున్న పాఠశాలలు, తక్కువధరలకు పాఠశాలలను ప్రభుత్వం తీసుకోవలసి జరుగుతున్న కృషి సంబంధం ఒక ప్రత్యేకవర్గపరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ మేయర్ డాక్టర్ హన్స్‌రాజ్ గుప్తా చెప్పాడు.

ప్రభుత్వంపై అధికంగా ఆధారపడుతున్నందుకు బరోడా మేయర్ మేయర్లను హెచ్చరిస్తూ, తమ సమస్యల పరిష్కారానికి తామే మార్గాలను కనుగొనాలన్నారు. కోర్టుల నే ఉత్తర్వుల వరకూ రోడ్లను వెడల్పు చేయడం తప్పక పరిష్కారమవుతుందని ఆయన చెప్పాడు.

వృత్తి పన్నులను వ్యక్తుల విషయంలో రు. 250 నుండి రు. 500 వరకు కంపెనీల విషయంలో రు. 2000 వరకు పరిమితిని పెంచడానికి వీలు కలిగిస్తూ రాజ్యాంగానికి సవరణ ప్రతిపాదించాలని ప్రభుత్వాన్ని కోరాలని వారు అంగీకరించారు.

సభలు-సమావేశాలు

రి. 27-7-68 నకలే అనిచారకు మధ్యాహ్నము 1 గంటకు విజయవాడ ఎన్.టి.టి. లోని అంధ్ర సోషల్ గ్రామ సంఘాల సమితి సర్కిల్ ఎంపాయీస్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరుగుతుంది

బందరు పైన్ కార్మికుల సమ్మె

కరువుభత్యంకోసం ఆందోళన

మచిలీపట్నం, జూలై 26

తమకు 30 రూపాయల కనీసవేతనం యివ్వాలని యజమానులను డిమాండ్ చేస్తూ స్థానిక ప్రింటింగ్ ప్రెస్సుల కార్మికులు నేడు సమ్మె చేశారు.

వారు నగరంలో ఒక ఊరేగింపు జరిపి కార్యదర్శి మిండలేటుకు వినతిపత్రం సమర్పించారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ యస్. వి. సుబ్బయ్య, కార్యదర్శి శ్రీ రంగారావు ఎదుర్కొనుట నాయకత్వం వహించారు

పాక్ వరదల్లో 162 మంది మృతి

ఢాకా, జూలై 26

ఇటీవల వచ్చిన వరదలవల్ల తూర్పు పాకిస్తాన్‌లో 162 మంది మరణించారు, ఈ విషయాన్ని రాష్ట్ర గవర్నర్ ఎ.ఎస్. ఖాన్ చెప్పాడు.

వరద తీవ్ర క్రమంగా తగ్గుతున్నదనీ అనేక వరద ప్రాంతాలను సందర్శించి వచ్చినట్లు పత్రికలవారితో అన్నాడు

విమెన్స్ టెస్ట్ క్రికెట్

ఆస్ట్రేలియా 315

పరుగులకు ఆలౌట్

ఇంగ్లండ్ 3 వికెట్లు నష్టానికి 163 పరుగులు

లీడ్స్, జూలై 26

ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్ క్రికెట్‌లో నేడు రెండవ రోజు ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 315 పరుగులకు ఆలౌటైంది. అందుకు ఇంగ్లండ్ నేడు ఆట పూర్తయే సమయానికి 3 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది.

టీ సమయానికి ఇంగ్లండ్ వికెట్ నష్టం లేకుండా 82 పరుగులు చేసింది. లంచ్ సమయానికి వారు పరుగుల్లో ఉంది ఇక్కడ హెడింగ్లేలో ప్రారంభమైన ఈ టెస్టు మ్యాచ్ నిన్న ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 5 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసి సమయం వారంలకు తెలిపింది.

స్కోర్లు 10 తోను, బ్రాడ్‌మన్ 12 తోను నేడు ఆట ముగిసే సమయానికి ఇంకా బాటింగ్ చేస్తున్నారు.

ఎనిమిది వికెట్ల నష్టంతో మెకంజీ బాటింగ్‌లో జాన్సన్ కాచికి దొరికిపోయి 82 పరుగులు, ఎడ్వర్డ్స్ 64 పరుగులు చేసి, గ్రిఫిన్ బాటింగ్‌లో ప్రిచర్ కాచికి దొరికి పోయారు.

డిస్టర్బెన్స్ మెకంజీ బాటింగ్‌లో 10 పరుగులకే అవుటై పోయాడు, డెస్టర్బెన్స్ స్కోరు 61 వద్ద పడ్డ ఇవి. వికెట్ల పతనం 1.123, 2.131, 3.141

ఇన్నింగ్స్ 31 పరుగులతో ఇంకా ఆడుతున్న బాలెల్ నేడు మరి 27 పరుగులు చేశాడు బ్రాడ్‌బాటింగ్‌లో పెరిగి పోయాడు.

ప్రిచర్, అండర్‌వుడ్ చేతికి పెరిగిపోయాడు. కాబట్టి ఒక పరుగుకూడా చేయకుండానే అవుటై పోయాడు.

స్కోరు 81 పరుగులకు 3 వికెట్లు, బ్రాడ్ 93 పరుగులకు 2 వికెట్లు, స్పిన్నింగ్ వర్క్ 47 పరుగులకు ఒక వికెట్టు పడగొట్టారు.

నేడు ఉదయం ఆటలో పడిపోయిన మొదటి వికెట్టు స్పిన్నర్ వార్మన్. అతడు 10 పరుగులకే బ్రాడ్ బాటింగ్‌లో డ్రైవర్ కాచికి దొరికి అవుటయ్యాడు.

స్కోరు వివరం : రెడ్‌పాత్ 92, ఇన్ మెకాలీ 8, కౌపర్ 27, వార్మన్ 42, బాలెల్ 65, సిడాన్ 33, జాన్సన్ 10, ప్రిచర్ 21, మ

అఖిలభారత రేవు కార్మికసమ్మేళనం

కార్మిక సమాఖ్య అధ్యక్షుని హెచ్చరిక

కలకత్తా, జూలై 27

సంస్థీకరంగా సరసమైన వేతన స్వరూపాన్ని రూపొందించుటలో వేతన సంఘం విఫలమైన పక్షంలో ఆగస్టు 20 తరువాత ఏదోఒకరోజు నుండి దేశంలోని 8 ప్రధాన రేవులలోని కార్మికులు నిరవధిక సమ్మెకు దిగవలసివస్తుందని అఖిలభారత పోర్టు, డాక్‌వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. కులకర్ణి ప్రకటించారు.

వేతనసంఘం తదుపరి సమావేశం ఢిల్లీలో ఆగస్టు 4 నుండి 6 వ తేదీవరకు జరుగనున్నది.

గత రెండురోజులుగా ఇక్కడ సమావేశమైన ఫెడరేషన్ ప్రత్యేక సదస్సు కార్మికుల కోర్కెలను సమీక్షించిందని వేతన సంఘం పురోభివృద్ధిలో జరుగుతున్న దాన్ని విమర్శించారని శ్రీ కులకర్ణి విన్న ఇక్కడ ఎత్తిగోష్ఠిలో చెప్పాడు.

రేవు కార్మికులు కష్టతరమైన, కఠినమైన, ప్రాణసమైన క్రమాను పరిగణనలోనికి తీసుకొని భారతదేశంలో మిగతా ప్రపంచదేశాలంతటా అధికస్థాయి వేతనాలను రేవు కార్మికులకు ఇస్తున్నారని ఆయన చెప్పాడు.

భారతదేశంలో రేవు కార్మికుల వేతనాలు రేవు నగరాలలోని నిర్మాణయుతమైన పరిశ్రమలలోని కార్మికుల వేతనాలతో పోల్చితే తక్కువేనని చెప్పాడు.

వేతనసంఘంద్వారా సరసమైన వేతనాల సాధనకు గత మూడున్నర సంవత్సరాలుగా ఫెడరేషన్ తన శక్తికొలది సంప్రదింపులు జరుపుతున్నదని. అయితే రేవు అధికారులు, డాక్ యజమానుల మొండివైఖరి ఫలితంగా తమ ప్రయత్నాలు ఫలించలేదని ఆయన చెప్పాడు.

మధ్యంతర ఎన్నికలలో బి. కె. డి. ఎత్తుగడలు

న్యూఢిల్లీ, జూలై 26

పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో పార్టీ ఎత్తుగడను నిర్ణయించేందుకు నేడు ఇక్కడ భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్యవర్గం సమావేశమయింది.

ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

భావ సారూప్యతగల పార్టీలను కలుపుకొని మూడవ శక్తిగా రూపొందాలని పార్టీ ప్రయత్నం ఎంతవరకు సఫలమైందో ఈ కార్యవర్గం సమీక్షిస్తుంది.

ఏ ఎస్. ఎం. నాయకులు ఇప్పటికే బి. కె. డి. నాయకులతో ప్రాథమిక చర్చలు జరిపారు.

రెండో సమావేశానికి ఒరిస్సా జన కాంగ్రెస్ నాయకులు, మహారాష్ట్రా పార్టీనాయకుడు రావు బిరేంద్రసింగ్‌హాజరౌతారని తెలియచ్చిరిం.

తమ వార్డికి జనకాంగ్రెస్ అనుబంధంగా వుండే విషయం త్వరలోనే నిర్ణయిస్తామని ఒరిస్సా జనకాంగ్రెస్ నాయకులు బి. కె. డి. నాయకులకు తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను పోటీపెట్టాలని కార్యవర్గం తీర్మానించింది.

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంపై బి. కె. డి. కన్వీనర్ విమర్శ అందిన తరువాత అక్కడ ఎన్ని స్థానాలకు తమ అభ్యర్థులను నిలబెట్టాలో నిర్ణయిస్తామని.

కావలెను

మా యొక్క పెర్సనల్ ఫ్రాలెండర్ వర్కర్లు, నూడింగ్‌లకు ఆర్డర్లు బుక్ చేయుటకు మంచి కమీషన్‌పై ఏజెంట్లు కావలెను.

ఉచిత టాంపర్స్‌కు వ్రాయుండి.

EVERSHINE FABRICS,
LUDHIANA - 1.

మంగళగిరిలో మోటారు కార్మికులు నిరాహారదీక్ష సాగించినప్పటి దృశ్యం.

ఎడమనుండి కుడికి: శ్రీ మల్లెం వెంకటేశ్వర్లు, వల్లభనేని శంకరరావు, గోరి వెంకటేశ్వరరావు, యమ్. ఎ. అయ్యూబ్ షేక్ మహబూబ్.

వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్

ప్రభుత్వ పరిశీలనలో వుందని షిండే ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23

వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్‌ను నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం నిర్ణయాత్మకంగా పరిశీలిస్తున్నదని ఆహార, వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ కార్పొరేషన్‌లో అమెరికా రూపొందించిన విధులను ఎలా వుపయోగించాలన్న విషయం కూడా పరిశీలనలో వున్నదని చెప్పాడు.

ప్రధాన దళాలో మైసూర్ బీహార్, మధ్యప్రదేశ్‌లలో అటువంటి కార్పొరేషన్‌లను ఒక్కొక్కదానికి రు. 2కోట్లు పెట్టుబడితో నెలకొల్పాలని ప్రతిపాదించబడిందని చెప్పారు.

ఎంపిక చేసుకున్న ప్రాంతాలలో వ్యవసాయ దారులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను ఇవ్వడమే ఈ కార్పొరేషన్‌ను నెలకొల్పడంలోని ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు.

రైల్వేల ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ జూలై 26

1968.69 సంవత్సరం మొదట మూడు నెలలలో రైల్వే ఆదాయం గత సంవత్సరం కన్నా రు 20 కోట్లు పెరిగింది.

1968 ఏప్రిల్ నుండి జూన్‌వరకు మూడు నెలలలో గత సంవత్సరపు మూడు నెలలు జరిగిన పద్దులు రవాణాకన్నా అదనపు ఉన్నాయి అదనంగా జరిగింది వీరి ద్వారా రు. 13కోట్లు వచ్చాయి.

ప్రయాణీకుల సంఖ్యలో మాత్రం 3.72 శాతం తగ్గింది. అయినా ధరలు పెంచినందువల్ల గత సంవత్సరపు మూడు నెలలకన్నా ప్రయాణీకులపై రు. 7 కోట్లు ఎక్కువ వచ్చాయి.

1968 ఏప్రిల్, మే, జూన్ నెలలలో రైల్వేల మొత్తం సంపాదన రు. 228.84 కోట్లు ఇది 1967 ఏప్రిల్ మే జూన్ నెలల్లో రు. 205.88 కోట్లు వున్నది.

గర్భస్రావాల సడలింపు బిల్లు

వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదన

తిరువనంతపురం, జూలై 26

గర్భస్రావాన్ని వదలించే బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించవచ్చునని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి గోపాలదాసాయిన్ ఇక్కడ పత్రికాగోష్ఠిలో అన్నారు. ఈ సందర్భంగా జనాభా సంఖ్య తగ్గించేందుకు తల్లి ఆరోగ్యాన్ని రక్షించే విషయంలో జాగ్రత్త వహించాల్సివుంటుందని ఆయన చెప్పారు.

ప్రతి సంవత్సరం మన దేశంలో అక్రమంగా దాదాపు 4,000,000 గర్భస్రావాలు జరుగుతున్నాయనీ ఆయన తెలిపారు.

రవాణా కాని 2680 బస్తాల గోధుమనష్టం

బొంబాయి, జూలై 26

హరియానానుండి పూనాకు కన్నులేని 24 రైల్వేవ్యాగన్లలో రవాణా చేస్తున్న 2680 బస్తాల గోధుమలు వర్షం మూలంగా తడిసిపోయాయి. అందులో 243 బస్తాలు పనికిరాకుండా పోయాయని నేడు మహారాష్ట్ర శాసనసభలో పౌర సరఫరాలమంత్రి తెలిపారు.

కంపెనీల డైరెక్టర్ల ఎన్నికల్లో మార్పు

ప్రధానికి 100 మంది పార్లమెంటుసభ్యులు యిచ్చిన మెమోరాండంలో సూచన

న్యూఢిల్లీ, జూలై 26

ప్రయివేటు కంపెనీల్లో మైనారిటీ వాటాదార్లకు కూడా యాజమాన్యంలో భాగస్వామ్యం లభించే విధంగా కంపెనీల చట్టాన్ని సవరించాలని సుమారు 100 మందికిపైగా పార్లమెంటు సభ్యులు ఈరోజు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని కోరారు.

ప్రస్తుతంవున్న చట్టం ప్రకారం, నూటికి 51 శాతంవున్న వ్యక్తి కంపెనీ డైరెక్టర్ల బోర్డులో అన్ని స్థానాలను తన యిష్టం వచ్చిన వారితో నిరిపే అవకాశం వుంటుంది. అలాగాక దామాషా పద్ధతిని డైరెక్టర్లను ఎన్నుకునేందుకు వీలుగా కంపెనీ చట్టాన్ని సవరించాలని పార్లమెంటు సభ్యులు ప్రధానిని కోరారు.

ఇప్పుడున్న పద్ధతివల్ల ప్రభుత్వానికి నూటికి 40 శాతంవున్న బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌లో ప్రభుత్వం తన యిష్టం వచ్చిన వారిని డైరక్టర్లుగా నియమించాలనికోరే అవకాశం లేదని ప్రయివేటు పెట్టుబడిదార్ల దయాదాక్షిణ్యం మీద ప్రభుత్వం ఆధారపడవలసి వస్తున్నదని వీరన్నారు.

ప్రధానిని కలుసుకున్నవారిలో శ్రీ చంద్రశేఖర్, శ్రీ పి వెంకట సుబ్బయ్య, యల్. పి. పి. నాయుడు, ఆర్. పి. కార్వాలిన్, శ్రీమతి లలితా రాజగోపాలన్, శ్రీమతి కారకేశ్వరీ సిన్హాలు వున్నారు.

దామాషా ప్రాతిపదిక పై డైరెక్టర్లబోర్డుకు ఎన్నిక జరిగితే మైనారిటీ వాటాదార్లకు కంపెనీ మేనేజిమెంటులో పాత్ర లభించుతుందని, తద్వారా పెట్టుబడులు పెట్టేవారికి విశ్వాసం పెరుగుతుందని సభ్యులు అన్నారు.

సమ్మెకు కేరళ విద్యుత్ సిబ్బంది నిర్ణయం

కొచ్చిన్, జూలై 21

ఈనెల 29 వ తేదీనుండి కేరళ విద్యుత్ బోర్డుకు చెందిన 4000 మంది మినిస్టీరియల్ సిబ్బంది నిరవధికంగా సమ్మె చేసేందుకు నిర్ణయించుకున్నారు.

ఈ విషయాన్ని నేడు పత్రికాగోష్ఠిలో సంయుక్త కార్యాచరణ సమితి ప్రధాన కార్యదర్శి తెలిపాడు.

కేంద్రంతో సమానంగా కరువుభత్యం ఇవ్వాలని మధ్యవర్తిత్వాన్ని అమలుపెట్టాలని వేతనాలను పునర్వ్యవస్థీకరించాలని వీరు డిమాండు చేస్తున్నారు.

వార్తా ప్రసార యంత్రాల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ జూలై 26

రు 2.45 కోట్లు వ్యయంతో సుదూర ప్రాంతాలకు వార్తలను ప్రసారం చేసే పరికరాలను తయారు చేసే ఒక క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించడానికి తలపెట్టామని నేటి రాజ్యసభలో కమ్యూనికేషన్ల సహాయమంత్రి శ్రీ బి కె గుప్తాల్ తెలిపారు.

రాజకీయ వత్తిడులపై ఆధారపడిగాక, సాంకేతిక అవకాశాలనుబట్టి ఆ ఫ్యాక్టరీని నిర్మించే స్థలాన్ని నిర్ణయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఆ ఫ్యాక్టరీ మొదటి 5 యేండ్లలో రు. 13.5 కోట్ల విలువగల పరికరాలను ఉత్పత్తి చేస్తుందని, తరువాత 5 యేండ్లలో ప్రతి యేడాది 15 శాతం ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేశారని అన్నారు.

సునందిని పిక్చర్స్
పేరెన్నికగన్నదాడు
ఈదినువకేంద్రాల్లో
విజయధ్వంకా మ్రోగిస్తున్నాడు!
తప్పక చూడండి!

విజయవాడ
గుంటూరు
విశాఖపట్నం
రాజమండ్రి
గుడివాడ
కాకినాడ
విజయనగరం
శ్రీకాకుళం
అమలాపురం
భీమవరం
తణుకు
మండపేట
నెల్లూరు
ఒంగోలు
తెనాలి
బాపట్ల
బీరాల
నరసరావుపేట
కర్నూలు
కడప
తిరుపతి
చిత్తూరు
హైదరాబాద్
సికింద్రాబాద్
నిజామాబాద్
వరంగల్
భువనగిరి

శ్రీవిజయాటాకీస్
కృష్ణమహల్
వాణిమహల్
శ్యామలాటాకీస్
శ్రీనివాసమహల్
విజై
సరస్వతీటాకీస్
శ్రీనివాసమహల్
లీలామహల్
గోవర్ధన్ పిక్చర్ప్యాలెస్
వెంకటేశ్వరాటాకీస్
విజయమహల్
శ్రీనివాసమహల్
జయరాంటాకీస్
అలంకార్
వెంకటేశ్వరటాకీస్
మోహన్ థియేటర్
నాగార్జునటాకీస్
అలంకారటాకీస్
రవితేజమహల్
ఐ.యస్.మహల్
గురునానక్టాకీస్
జితేష్ మహల్
అంజలి
మోహన్టాకీస్
రామాటాకీస్
శ్రీనివాసమహల్

దర్శకత్వం: బి.విఠలాచార్య, నిజాంపేమల్లిఖార్జునరావు
అంధ్ర నైజాం లక్ష్మీ ఫిల్మ్స్ రిలీజ్
సీడెడ్: జయలక్ష్మి, మైసూర్: సుధాచిత్ర, చిత్తూరు: బల్లకృష్ణమోహన్
LAKSHMI



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ 4.